
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

గురువారం | 13 జూన్ 2024 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50 | సంపుటి 17 | సంచిక 194

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుద్ధ సప్తమి రా.8.55, పుబ్బ తె.4.55 వర్జ్యం. ఉ.11.18 నుంచి 1.01 వరకు రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.10.10 నుంచి 10.58 వరకు

కొత్త కేబినెట్‌లో చంద్రబాబు కాపు, కమ్మ సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యం ఇచ్చారు. రెండు సామాజికవర్గాలకు చెరో నాలుగు పదవులు కేటాయించారు. కాపుల్లో పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, పవన్, దుర్గేష్ మంత్రి పదవులు రానున్నాయి. కమ్మ సామాజిక వర్గంలో పయ్యావుల కేశవ్, నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, గొట్టిపాటి రవికుమార్‌కు అవకాశం దక్కింది.



# నాలుగోసారి ఏపీ సీఎంగా చంద్రబాబు

- చంద్రబాబుతో ప్రమాణం చేయించిన గవర్నర్ నజీర్ అహ్మద్
- ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోదీ సహా హాజరైన ఎన్డీయే నేతలు
- భారీగా తరలి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలు, సినీ ప్రముఖులు
- విదేశాల నుంచి పాల్గొన్న ప్రతినిధులు

వివరాలు-2లో

ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ నజీర్ అహ్మద్ చంద్రబాబుతో ప్రమాణం చేయించారు. కేసరపల్లి పార్క్‌లో ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని మోదీ సహా ఎన్డీయే నేతలు, రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. మొదట ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం అనంతరం గవర్నర్ మంత్రులతో ప్రమాణం చేయించారు. మొదట పవన్ కల్యాణ్, అనంతరం లోకేష్ ప్రమాణ స్వీకారం చేశారు.



## కువైట్‌లో భారీ అగ్నిప్రమాదం



6 లో

- 40 మంది భారతీయులు మృతి
- మరో 50 మందికి పైగా బాధితులకు తీవ్ర గాయాలు
- విదేశాంగ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి

## వారణాసిలో మోడీ ఓటమి నుంచి తప్పించుకున్నారు

కేరళ పార్టీ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



6 లో

- వయనాడ్ స్థానం వదులుకోవచ్చునని చెప్పకనే చెప్పిన సుధాకరన్
- రాహుల్ గాంధీ వయనాడ్‌లోనే ఉండాలని ఆశించవద్దని వ్యాఖ్య
- దేశానికి నాయకత్వం వహించాల్సిన నేతకు మనం మద్దతుగా ఉండాలని సూచన

## ఏపీని నూతన కీర్తి శిఖరాలకు తీసుకెళ్తాం



2 లో

- యువత ఆకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం వచ్చింది
- జనం కోసం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
- ఏపీ ప్రజలకు ఎక్స్‌లో శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని మోడీ

## మెగా డీఎస్సీపైనే సీఎం చంద్రబాబు తొలి సంతకం?



- నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబు
- కూటమి అధికారంలోకి వస్తే నా తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని హామీ
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం

వివరాలు-2లో

### అంతా ఇంతే!



సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఇన్నాళ్లు ప్రధాని కాలేకపోయారు

## తమిళిసై పై అమిత్ షా సీరియస్

- చంద్రబాబు ప్రమాణ స్వీకార వేదిక పైనే ఘటన
- గత కొంతకాలంగా అన్నామలై - సైల నడుమ విభేదాలు
- కేంద్రమంత్రిగా ఇటీవల ప్రమాణం చేసిన అన్నామలై
- కలసి నడవకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనిసైకి షా హెచ్చరికలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అయితే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి కొన్ని నిమిషాల ముందు అదే వేదికపై ఉన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఒక సందర్భంలో సీరియస్‌గా కనిపించారు. అందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రధాన మీడియా, సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి.



3 లో

## తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

- పేపర్-1లో 67.13 శాతం, పేపర్-2లో అర్హత సాధించిన 34.18 శాతం మంది
- పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాలిఫై
- పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే క్వాలిఫై
- ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



6 లో

తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంతడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
13 జూన్ 2024
2



# మెగా డీఎస్సీపైనే సీఎం చంద్రబాబు తొలి సంతకం?

● నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబు
● కూటమి అధికారంలోకి వస్తే నా తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని హామీ
● ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం ● పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంచుతూ మూడో సంతకం ● అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం

నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబు డీఎస్సీపైనే తొలి సంతకం చేయనున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే 'టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే నా తొలి సంతకం మెగా డీఎస్సీపైనే' అని ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత హామీ ఇచ్చారు. దీంతో పాటు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేస్తారని సమాచారం. ఇక పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచుతూ మూడో సంతకం చేస్తారట. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సెన్సెస్ పై ఐదో సంతకం చేస్తారని తెలుస్తోంది.

# నాలుగోసారి ఏపీ సీఎంగా చంద్రబాబు

● చంద్రబాబుతో ప్రమాణం చేయించిన గవర్నర్ నజీర్ అహ్మద్ ● ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోడీ సహా హాజరైన ఎన్డీయే నేతలు ● భారీగా తరలి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలు, సినీ ప్రముఖులు
● విదేశాల నుంచి పాల్గొన్న ప్రతినిధులు



అమరావతి... ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ నజీర్ అహ్మద్ చంద్రబాబుతో ప్రమాణం చేయించారు. కేసరపల్లి పార్క్‌లో ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని మోదీ సహా ఎన్డీయే నేతలు, రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. మొదట ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం అనంతరం గవర్నర్ మంత్రులతో ప్రమాణం చేయించారు. మొదట జనసేన అధినేత పవన్ కళ్యాణ్, అనంతరం నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేశారు.

**కాపు, కమ్మ సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యం**

కొత్త కేబినెట్‌లో చంద్రబాబు కాపు, కమ్మ సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యం ఇచ్చారు. రెండు సామాజికవర్గాలకు చెరో నాలుగు పదవులు కేటాయించారు. కాపుల్లో పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, పవన్, దుర్గేష్ మంత్రి పదవులు రానున్నాయి. కమ్మ సామాజిక వర్గంలో పయ్యావుల కేశవ్, నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, గొట్టిపాటి రవికుమార్‌కు అవకాశం దక్కింది.

**ఇతర వర్గాలకు కేటాయింపులు ఇలా**

ప్రధాన వర్గాలకు పదవులు కేటాయిస్తూనే ఇతర వర్గాలకు చంద్రబాబు తన కేబినెట్‌లో స్థానం కల్పించారు. రెడ్డి సామాజిక వర్గంలో సీనియర్ నేత ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎం.రాంప్రసాద్‌రెడ్డికి మంత్రులుగా అవకాశం కల్పించారు. ఎస్సీ కోటాలో డోలా బాలవీరాంజనేయస్వామి, వంగలపూడి అనిత, ఎస్టీ కోటాలో గుమ్మడి సంధ్యారాణికి మంత్రి పదవులు దక్కాయి. ముస్లింల నుంచి మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఆర్య వైశ్య వర్గం తరపున టీజీ భరత్కు మంత్రి పదవులు వరించాయి.

**తొలిసారి గెలిచిన 10 మందికి మంత్రి పదవులు**

చంద్రబాబు తన మంత్రి వర్గంలో తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన 10 మందికి చోటు కల్పించారు. వీరిలో నారా లోకేష్, పవన్ కళ్యాణ్ సైతం ఉన్నారు. గతంలో నారా లోకేష్ ఎమ్మెల్సీగా పనిచేసిన సంగతి తెలిసిందే. మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్, కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్, నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్, సాలూరు ఎమ్మెల్యే గుమ్మడి సంధ్యారాణి తొలిసారి గెలవగా వారికి మంత్రి పదవులు దక్కాయి.

**తొలిసారి మంత్రి పదవి దక్కించుకున్న సీనియర్లు**

పార్టీ కోసం పని చేసిన సీనియర్లు పలువురికి చంద్రబాబు మంత్రి పదవులు ఇచ్చారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, పాయకరావుపేట వంగలపూడి అనిత, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్, కొండేపి డోలా బాలవీరాంజనేయస్వామి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పలుమార్లు ఎమ్మెల్యేలుగా గెలిచారు. వీరికి మొదటిసారి మంత్రివర్గంలో చోటు దక్కింది.

**సీనియర్ మంత్రులు వీరే**

గతంలో మంత్రులుగా పనిచేసిన ఆరుగురికి చంద్రబాబు కొత్త కేబినెట్‌లో చోటు దక్కింది. టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, మచిలీపట్నం ఎమ్మెల్యే కొల్లు రవీంద్ర, నెల్లూరు ఎమ్మెల్యే పి.నారాయణ, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథికి మంత్రి పదవులు వచ్చాయి. వీరంతా గతంలో మంత్రులుగా చేశారు.



**పార్టీలు, జిల్లాల వారీగా ఇవే**

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో 25 మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. 21 మంది ఎమ్మెల్యేలున్న జనసేన పార్టీ మూడు, 8 మంది ఎమ్మెల్యేలున్న బీజేపీకి ఒకటి, 135 స్థానాలున్న టీడీపీకి సీఎం సహా 21 మంత్రి పదవులు దక్కాయి. ఉమ్మడి జిల్లాలవారీగా లెక్క చూస్తే గుంటూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలకు అత్యధికంగా మూడేసి మంత్రి పదవులు దక్కాయి. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు, విజయనగరం, ప్రకాశం జిల్లాలకు రెండేసి మంత్రి పదవులు ఇచ్చారు. చిత్తూరు జిల్లాలో సీఎం చంద్రబాబుకు తప్ప మరెవరికీ అవకాశం దక్కలేదు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలనుంచి కూడా ఒక్కొక్కరికే చాన్సు దక్కింది. అయితే ఈ సారి అనూహ్యంగా శాసనమండలి నుంచి ఎవరికి మంత్రి పదవి ఇవ్వలేదు.

**ప్రమాణం చేసిన మంత్రులు వీరే..**

| | |
|---|---|
| పవన్ కల్యాణ్ | అనగాని సత్యప్రసాద్ |
| నారా లోకేష్ | కొలుసు పార్థసారథి |
| కింజారపు అచ్చెన్నాయుడు | బాలవీరాంజనేయస్వామి |
| కొల్లు రవీంద్ర | గొట్టిపాటి రవికుమార్ |
| నాదెండ్ల మనోహర్ | కందుల దుర్గేష్ |
| పొంగురు నారాయణ | గుమ్మడి సంధ్యారాణి |
| వంగలపూడి అనిత | బీసీ జనార్థన్ రెడ్డి |
| సత్యకుమార్ యాదవ్ | టీజీ భరత్ |
| నిమ్మల రామానాయుడు | ఎస్. సవిత |
| మహ్మద్ ఫరూక్ | వాసంశెట్టి సుభాష్ |
| ఆనం రామనారాయణ రెడ్డి | కొండపల్లి శ్రీనివాస్ |
| పయ్యావుల కేశవ్ | మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి |

చంద్రబాబు 4.0 కేబినెట్.. మొత్తం 25 మంది.. సామాజిక అంశాల ప్రకారం.. సీఎంతో కలిపి కేబినెట్‌లో 25 మంది మంత్రులు ఉండనున్నారు. చంద్రబాబు కాకుండా 12 మంది ఓసీలకు మంత్రి పదవులు దక్కాయి. ఓసీల్లో కాపు-4, కమ్మ -4, రెడ్డి -3, వైశ్య- 1 చొప్పున మంత్రి పదవులను కేటాయించారు.
బీసీ- 8, ఎస్సీ- 2, ఎస్టీ-1, మైనారిటీ -1 చొప్పున మంత్రి పదవులు దక్కాయి.

**కేబినెట్‌లో ముగ్గురు మహిళలకు అవకాశం లభించింది.**

గుంటూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి ముగ్గురు చొప్పున మంత్రి పదవులు దక్కాయి. చిత్తూరు నుంచి సీఎంగా చంద్రబాబు.. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ప్రకాశం, కృష్ణా, నెల్లూరు, విజయనగరం నుంచి.. ఇద్దరేసి చొప్పున కేబినెట్‌లో అవకాశం లభించింది. కడప, విశాఖ, శ్రీకాకుళం నుంచి ఒక్కొక్కరికి మంత్రి పదవి దక్కింది..

## తమ్ముడి ప్రమాణ స్వీకారం వేళ భావోద్వేగానికి గురైన చిరంజీవి



అమరావతి.. ఆంధ్రప్రదేశ్ మంత్రిగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా ప్రమాణం చేస్తున్న సమయంలోనే సభా ప్రాంగణం అంతా దద్దరిల్లి పోయింది. ఈ కార్యక్రమానికి మెగా ఫ్యామిలీ, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ రాగా.. తమ అభిమాన హీరో ప్రమాణ స్వీకారం చూసేందుకు పెద్ద ఎత్తున మెగా ఫ్యాన్స్ తరలివచ్చారు. కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను అంటూ పవన్ ప్రమాణ స్వీకారం చేస్తుండగా.. ఆయన భార్య అన్నా లెజినోవా ముఖం సంతోషంతో వెలిగిపోయింది. భర్త ప్రమాణ స్వీకారోత్సవాన్ని వీడియో తీస్తూ ఉప్పొంగి పోయింది. జనాల మధ్యలో కూర్చున్న అన్నా లెజనోవా పవన్ ప్రమాణ స్వీకారం చేస్తుంటే ఆనందంతో తన ఫోన్ లో వీడియో తీసుకుంది. ఇక చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి స్టేట్ గెస్ట్ గా వచ్చిన చిరు వేదికపైనే కూర్చున్నారు. పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తున్నంతసేపు తమ్ముడిని చూస్తూ ఉండిపోయారు. పవన్ ను చూస్తూ చిరు ఆనందంతో వులకరించిపోగా.. పక్కనే ఉన్న సూపర్ స్టార్ రజినీకాంత్ చిరును అభినందించారు. ఇందుకు సంబంధించిన వీడియోస్ సోషల్ మీడియాలో వైరలవుతుండగా..చిరు, పవన్ అనుబంధం చూసి ఎమోషనల్ అవుతున్నారు మెగా ఫ్యాన్స్. అన్నదమ్ముల ప్రేమకు అసలైన సాక్ష్యం చిరు, పవన్ అంటూ అభినందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం మొత్తం కన్నుల పండగగా జరిగింది. ఒకే వేదికపై నరేంద్రమోదీ, పవన్ కళ్యాణ్, చిరంజీవి, రజినీకాంత్, బాలకృష్ణ, చంద్రబాబు నాయుడు ఇలా అందరిని ఒక్కచోట చూసి అభిమానులు, జనసేన, టీడీపీ పార్టీ కార్యకర్తలు, మెగా ఫ్యాన్స్, మెగా ఫ్యామిలీ ఆనందంతో పొంగిపోతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్.

## చంద్రబాబు ప్రమాణస్వీకారానికి విదేశీ ప్రతినిధులు హాజరు



విజయవాడ: ఏపీ సీఎం చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి విదేశీ అతిథులు హాజరయ్యారు. వివిధ దేశాల తరఫున కాన్సల్ ప్రతినిధులు వచ్చారు. వీరిలో సింగపూర్, అమెరికా, జపాన్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ తదితర దేశాల ప్రతినిధులు ఉన్నారు.
ఎడ్గర్ పాంగ్ (సింగపూర్ కాన్సల్ జనరల్, చెన్నై), సిలాయ్ జకీ (ఆస్ట్రేలియా కాన్సల్ జనరల్), చాంగ్ న్యూన్ కిమ్ (రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సల్ జనరల్, చెన్నై), టకహాషి మునియో (జపాన్ కాన్సల్ జనరల్, చెన్నై), గారెత్ విన్ ఒవెన్ (బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్, హైదరాబాద్), థియర్రీ బెర్తెలాట్ (ఫ్రాన్స్ కాన్సల్ జనరల్, బెంగళూరు), మహ్మద్ అరిఫుర్ రెహమాన్ (బంగ్లాదేశ్ డిప్యూటీ కాన్సల్ జనరల్, చెన్నై), ఇవోట్ డెవిత్ (నెదర్లాండ్స్ కాన్సల్ జనరల్, ముంబయి), జెన్నిఫర్ అడ్రియానా లార్సన్ (యూఎస్ కాన్సల్ జనరల్, హైదరాబాద్), మహదీ షారోఖీ (కాన్సల్ జనరల్ ఆఫ్ ఇరాన్, హైదరాబాద్), సెంథిల్ తొండమాన్ ( గవర్నర్, ఈస్టన్ ప్రావిన్స్, శ్రీలంక)

# చంద్రబాబు, పవన్‌కు వైఎస్ షర్మిల శుభాకాంక్షలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబుకు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆమె లేఖ విడుదల చేశారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా మీ పాలన సాగాలి. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తూ శాంతిభద్రతలు కాపాడాలి. గడిచిన ఐదేళ్లలో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలి. పవన్ కళ్యాణ్ సహా మంత్రులందరికీ శుభాకాంక్షలు అని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బహిరంగ లేఖ రాసిన షర్మిల.. ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇక రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులను సైతం అందులో ప్రస్తావించారు.
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుగారికి మనఃపూర్వక శుభాకాంక్షలు. చారిత్రాత్మకమైన మెజారిటీతో మిమ్మల్ని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజల ఆశయాలకు, నమ్మకాలకు అనుగుణంగా, రాష్ట్ర అవసరాలను, కఠిన సవాళ్ళను దృష్టిలో పెట్టుకుని, సంక్షేమం, అభివృద్ధి, శాంతిభద్రతలను మిళితం చేసి ఇకపై ప్రజారంజక పాలన అందిస్తారని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా, గడిచిన వారం రోజుల్లో, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి, అటు వైసీపీ నేతలు, కార్యకర్తల మీద, ఇటు వైఎస్ రాజశేఖర రెడ్డిగారి విగ్రహాల మీద జరుగుతున్న దాడులు మమ్మల్ని ఎంతగానో కలచివేశాయి. అని షర్మిల రాసుకొచ్చారు. వారు చేసారని మీరు, మీరు చేసారని భవిష్యతులో మళ్ళీ వాళ్ళు, ఇలా ఈ పగలకు, ప్రతీకారాలు అంతు ఉండదు, సభ్యసమాజంలో, ప్రజాస్వామ్యంలో వీటికి చోటు లేదు, ఉండకూడదు. ఎన్నో తీవ్రమైన సవాళ్ల మధ్య రాష్ట్ర వునర్నిర్మాణం వేగంగా, నిబద్ధతతో జరగాల్సిన ఈ సమయంలో.., ఇటువంటి హేయమైన చర్యలు, దాడులు, శాంతి భద్రతలకు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రగతికి, పేరుకు, అందివచ్చే అవకాశాలకు కూడా తీవ్రమైన విఘాతం కలగజేస్తాయని తెలియజేస్తున్నాము. గడచిన ఐదేండ్లలో జరిగిన విశృంఖల పాలన, దానివలన అన్ని విధాలుగా నాశనమైన రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలోపెట్టి ముందుకు తీసుకుని వెళతారని ప్రజలు మీకు ఈ తీర్పు ఇచ్చారు. దానికి అనుగుణంగా నడుచుకుని, వైస్సార్ గారి విగ్రహాల మీద దాడులు, ప్రతిపక్షాల మీద ప్రతీకార చర్యలు ఇకపై జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. అని షర్మిల రాసుకొచ్చారు మీకున్న అనుభవముతో, మీరు పెద్దమనసు, నిష్పాక్షికత చూపుతూ, పరిస్థితులను చక్కదిద్దుతారని అనుకుంటున్నాము. ఇటువంటి ప్రతీకార రాజకీయాలు, సంస్కారం, విచక్షణకు తావులేని చేష్టలతో మీ పేరుకు, ప్రతిష్టకు, పాలనకు మచ్చ రాకూడదని కోరుకుంటున్నాము. అలాగే రాష్ట్ర ప్రగతి కోసం కాంగ్రెస్ నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తుందని తెలియజేసుకుంటున్నాను. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజారంజకంగా సర్కారు పాలన సాగేలా చూడటంలో మీరు ప్రత్యేక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నాం. ఇతర మంత్రులందరికీ మా శుభాకాంక్షలు అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## ఏపీ సీఎం సీఎస్‌గా ముద్దాడ రవిచంద్ర



చంద్రబాబు నాయుడుకి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు వెంటనే బాధ్యతలు తీసుకోవాలని రవిచంద్రకు ప్రభుత్వం ఆదేశాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వెంటనే బాధ్యతలు తీసుకోవాలని రవిచంద్రకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాగా, చంద్రబాబు నాయుడు ఈ రోజు ఉదయం 11.27 గంటలకు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే.

# చంద్రబాబు కుటుంబ సభ్యులతో ప్రధాని మోడీ గ్రూప్ ఫోటో

● పట్టరాని సంతోషంతో చంద్రబాబును హత్తుకుని అభినందించిన మోడీ
● చంద్రబాబు, భువనేశ్వరి,లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్‌లతో మోడీ ఫొటో

అమరావతి.. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ప్రధాని మోదీ అమితానందం వ్యక్తం చేశారు. పట్టలేని సంతోషంతో చంద్రబాబును హత్తుకుని, వీపు తడుతూ అభినందనలు తెలిపారు. కాగా, ఈ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ప్రధాని మోదీ... సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. ఈ ఫొటోలో మోదీతో పాటు చంద్రబాబు, నారా భువనేశ్వరి, నారా లోకేశ్, బ్రాహ్మణి, నారా దేవాన్ష్ ఉన్నారు. మోదీ... లోకేశ్ తనయుడు దేవాన్ష్ భుజాలపై చేతులేసి చిరునవ్వులు చిందిస్తూ నిల్చుని ఉండడం ఈ ఫొటోలో చూడొచ్చు. విజయోత్సాహం ఎలా ఉంటుందో ఈ ఫొటోలో మోదీ, చంద్రబాబు తదితరుల ముఖాలు వెలిగిపోతున్న తీరు చెప్పకనే చెబుతుంది. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ విషయానికి వస్తే.. ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యాను. ముఖ్యమంత్రి అయిన సందర్భ ంగా శ్రీ చంద్ర బాబు నాయుడు గారికి, మరియు ప్రభుత్వంలో మంత్రు లుగా ప్రమాణం చేసిన వారందరికీ కూడా అభినంద నలు. ఏపీని నూతన కీర్తి శిఖరా లకు తీసుకెళ్ల డానికి మరియు రాష్ట్ర యువత ఆకాంక్షలను నెరవేర్చడానికి టీడీపీ, జనసేన మరియు బీజేపీ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. అంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు ప్రధాని నరేంద్ర మోడీ. ఇక, తన ట్వీట్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రుల ప్రమాణస్వీకారానికి సంబంధించిన ఫొటోలను కూడా షేర్ చేవారు ప్రధాని నరేంద్రమోడీ. ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యాను.



ముఖ్యమంత్రి అయిన సందర్భంగా చంద్రబాబు గారికి, మరియు ప్రభుత్వంలో మంత్రులుగా ప్రమాణం చేసిన వారందరికీ కూడా అభినందనలు. ఎపిని నూతన కీర్తి శిఖరాలకు తీసుకెళ్లడానికి మరియు రాష్ట్ర యువత ఆకాంక్షలను నెరవేర్చుతామన్నారు

# ఏపీని నూతన కీర్తి శిఖరాలకు తీసుకెళ్తాం

● యువత ఆకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం వచ్చింది
● జనం కోసంటీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది ● ఏపీ ప్రజలకు ఎక్స్‌లో శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ



అమరావతి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉందంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. బుధవారం విజయవాడలో జరిగిన చంద్రబాబు నాయుడు, మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం సోషల్ మీడియా(ఎక్స్)లో ఈ అంశంపై స్పందించారు. ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యాను. ముఖ్యమంత్రి అయిన సందర్భంగా చంద్రబాబు నాయుడికి మరియు ప్రభుత్వంలో మంత్రులుగా ప్రమాణం చేసిన వారందరికీ కూడా అభినందనలు. ఏపీని నూతన కీర్తి శిఖరాలకు తీసుకెళ్లడానికి మరియు రాష్ట్ర యువత ఆకాంక్షలను నెరవేర్చడానికి టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అంటూ మోడీ ట్వీట్ లో పేర్కొన్నారు. కాగా, విజయవాడలోని కేసరపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, చిరాగ్ పాశ్వాన్, బండి సంజయ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ, ప్రముఖ సినిమా నటులు రజినీకాంత్, చిరంజీవి, రామ్ చరణ్, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, నందమూరి, నారా, పవన్ కుటుంబ సభ్యులతోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అయితే, ముందుగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయగా, ఆ తరువాత మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్.. మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారమనంతరం ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ప్రధాని మోదీ.. మంత్రివర్గ సభ్యులతో కలిసి ఫొటో దిగారు. ఆ తరువాత కొద్దిసేపు స్టేజీ మీద ఉన్న పలువురితో ఆయన సంభాషించారు.



## జగనన్న గోరుముద్ద మాయం

అమరావతి... బడిపిల్లల కోసం గత ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పేరుతో.. నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించే పథకాన్ని ప్రారంభించింది. మధ్యాహ్న భోజన మెనూను సవరించి.. దానికే జగనన్న గోరుముద్ద అని పేరు పెట్టారు. 2020 జనవరి 21 న ప్రారంభమైన జగనన్న గోరుముద్దలో.. పిల్లలకు రోజుకొక మెనూ భోజనాన్ని అందించింది. వీటిలో వారానికి మూడుసార్లు అందించే వేరుశెనగ చిక్కీ కవర్ కి జగన్ ముఖం, వైసీపీ జెండా రంగులు అద్దేశారు. పిల్లలకు అందించే ప్రతీ పథకం పై జగన్ ముఖాన్ని ముద్రించడం అప్పట్లో వివాదాస్పదమైంది కూడా. ఇప్పుడు ఏపీలో ప్రభుత్వం మారడంతో అదే వేరుశెనగ చిక్కీ కవర్ మారింది. జగన్ సర్కార్ కవర్లను తీసేసి.. రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కూడిన కవర్లతో కొత్త ప్యాకింగ్ చేశారు. ఏపీలో పాఠశాలలు ప్రారంభం కానుండగా.. పిల్లలకు కొత్తగా ప్యాకింగ్ చేసిన పల్లీ చిక్కీలను అందించనున్నారు. వీటితో పాటు విద్యార్థులు కోడిగుడ్లు, రాగిపిండిని సరఫరా చేయనున్నారు. అయితే.. వాటిపై ఉన్న ప్యాకింగ్ కూడా మారుస్తారా అన్న విషయంపై క్లారిటీ లేదు. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవ్వడంతో.. ఇదే కదా మేం కోరుకున్నది.. రాష్ట్రంలో మార్పు మొదలైందని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీ నేతలు.. మచ్చుకైనా ఎక్కడా కనిపించడం లేదు. ఎన్నికల ముందు వరకూ మీడియా ముందు విరుచుకుపడిన నేతలంతా ఇప్పుడు ఎక్కడా నోరు మెదపడం లేదు. కొడాలి నాని, పేర్నినాని, ఆర్కే రోజా, అంబటి రాంబాబు, సజ్జల, అనిల్ కుమార్ యాదవ్.. వీరంతా మిన్నకుండిపోయారు. ఓటమికి కారణాలేంటో జగన్ అడిగినపుడు అందరూ.. ప్రజల నాడి తెలియలేదని, ఏ సమస్య మీ వరకూ రానివ్వకుండా సజ్జల, ధనుంజయరెడ్డి అడ్డుకున్నారని చెప్పినట్లు ప్యాలెస్ వర్గాల నుంచి టాక్ వినిపించింది.

# కొత్త మంత్రులతో చంద్రబాబు భేటీ



**● తొలి మీటింగ్‌కు పవన్ డుమ్మా! ● వివిధ అంశాలపై చర్చించిన మంత్రి మండలి ● తమకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రులు**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కొత్త మంత్రివర్గంతో సమావేశం అయ్యారు. ఉదయం ప్రమాణ స్వీకారం చేసిన అందరూ మంత్రులు ఈ భేటీకి హాజరు అయ్యారు. పవన్ కల్యాణ్ మాత్రం వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాలేదు. ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు కొత్త మంత్రులతో సమావేశం అయి వివిధ అంశాలపై చర్చించారు. తమకు మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు మంత్రులు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ సాయంత్రానికే మంత్రులకు శాఖలు ఫైనల్ కానున్నట్లు తెలిసింది.

చంద్రబాబుతో సమావేశంలో నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, పి.నారాయణ, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, ఎన్ ఎమ్ డీ ఫరూక్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, డోలా బాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, కందుల దుర్గేశ్, టీజీ భరత్, ఎస్.సవిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, బీసీ జనార్దన్‌రెడ్డి, మందిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభలో బీజేపీకి మా అవసరం ఉంటుంది



**● ఆ విషయం గుర్తించి ప్రవర్తించాలి ● రాజ్యసభలో బిల్లు పాస్ చేయాలంటే తమ మద్దతు తప్పనిసరి ● వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డిలతో కలిసి విజయసాయి ప్రెస్ మీట్**

అమరావతి ... వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇవాళ తమ పార్టీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లోక్ సభలో టీడీపీకి ఉన్నది 16 మంది ఎంపీలే. మాకు పార్లమెంటు ఉభయ సభల్లో కలిపి 15 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో వైసీపీకి 11 మంది, లోక్ సభలో నలుగురు ఎంపీలు ఉన్నారు. ఎన్డీయే కూటమిలో టీడీపీ కూడా భాగస్వామి అయినప్పటికీ, రాజ్యసభ విషయానికొచ్చేసరికి బీజేపీకి మా పార్టీ అవసరం ఉంటుందన్న విషయం గుర్తించాలి. రాజ్యసభలో ఏదైనా బిల్లు పాస్ చేయాలంటే వైసీపీ మద్దతు తప్పనిసరి. పార్లమెంటులో వాళ్లు టీడీపీపై ఎంత ఆధారపడతారో, వైసీపీపైనా అంతే ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. సంఖ్యాపరంగా టీడీపీతో మేం దాదాపు సమానంగానే ఉన్నాం అని విజయసాయి వివరించారు.

# తమిళిసై పై అమిత్ షా సీరియస్



**● చంద్రబాబు ప్రమాణ స్వీకార వేదిక పైనే ఘటన ● గత కొంతకాలంగా అన్నామలై - సైల నడుమ విభేదాలు ● కేంద్రమంత్రిగా ఇటీవల ప్రమాణం చేసిన అన్నామలై ● కలసి నడవకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సైకి షా హెచ్చరికలు**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అయితే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి కొన్ని నిమిషాల ముందు అదే వేదికపై ఉన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఒక సందర్భంలో సీరియస్‌గా కనిపించారు. అందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రధాన మీడియా, సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి. ఇంతకీ విషయం ఏంటంటే.. చంద్రబాబు ప్రమాణస్వీకారానికి తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై కూడా హాజరయ్యారు. వేదికపైకి వచ్చిన ఆమె కేంద్ర పెద్దలను పలకరిస్తూ తన సీటు వైపు వెళ్లసాగారు. అయితే కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆమెను వెనక్కి పిలిచి మాట్లాడారు. తమిళిసైతో మాట్లాడుతూ అమిత్ షా కాస్త సీరియస్‌గా వేలిని చూపిస్తూ ఏవో ఆదేశాలు ఇస్తున్నట్టుగా అనిపించింది. అయితే తమిళిసై మాత్రం నవ్వుతూనే అమిత్ షాకు సమాధానం ఇవ్వడం కనిపించింది. అమిత్ షా మాత్రం చేతిని అడ్డంగా ఊపుతూ కనిపించారు. ఆమెతో సీరియస్‌గా మాట్లాడారు. నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చెన్నై దక్షిణ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా తమిళి సై బరిలో నిలిచారు. అయితే ఆమె ఓడిపోయారు. ఇక ఈ ఎన్నికల్లో తమిళనాడులో బీజేపీ తన సత్తా చాట లేకపోయింది. ఆ క్రమంలో బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై, తమిళి సై మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. దీంతో వారి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని టాక్ వినిపిస్తోంది. ఈ పంచాయితీ ఢిల్లీ పెద్దలకు చేరినట్లు ఓ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మరికొద్ది రోజుల్లోనే తమిళనాడు బీజేపీ శ్రేణులతో ఢిల్లీ పెద్దల భేటీ కానున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తమిళిసైతో అమిత్ షా సీరియస్‌గా మాట్లాడడం రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మరోవైపు అమిత్ షా సీరియస్ అయిన వీడియో, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. డీఎంకే పార్టీ అధికార ప్రతినిధి శరవణన్ అన్నాదురై ఎక్స్ వేదికగా స్పందించారు. తమిళ నాడుకు చెందిన ఓ ప్రముఖ రాజకీయ నాయకురాలిని ఇలా బహిరంగంగా మందలించడం మర్యాదగా ఉందా? ఇది అందరూ చేస్తారనే విషయాన్ని అమిత్ షా తెలుసుకోవాలన్నారు. అయినా ఇది ఏ తరహా రాజకీయ మంటూ ఆయన ఎక్స్ వేదికగా అమిత్ షాను ప్రశ్నించారు. ఇక తమిళి సై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దాంతో తమిళిసైపై అన్నామలై మద్దతుదారులు మండిపడుతున్న సంగతి తెలిసిందే.

# మా కల సాకారానికి మిగిలింది ఒక్క అడుగే

## ఏపి సర్కారుకు అంబటి రాయుడు శుభాకాంక్షలు



అమరావతి... ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే జనసేనాని పవన్ కళ్యాణ్.. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు మరో 22 మంది నేతలు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో నూతన మంత్రులుగా ప్రమాణం చేసిన వారికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలోనే టీమిండియా మాజీ ఆటగాడు అంబటి రాయుడు.. జనసేనాని పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం కావాలనే తమ కల నెరవేరడానికి మరో అడుగు దూరంలో ఉన్నారంటూ ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు.. అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఎన్నికల్లో పోటీచేసిన అన్ని చోట్లా విజయం సాధించి వందశాతం స్ట్రైక్ రేట్ నమోదు చేసిన పవన్ కళ్యాణ్‌ను పొగుడుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలోనే టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు చేసిన ట్వీట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జనసేనానికి అంబటి రాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేనలో భాగమైన ప్రతి ఒక్కరికీ ఇది చాలా గొప్పరోజంటూ ట్వీట్ చేశారు. అలాగే తమ కల సాకారం కావడానికి మిగిలింది ఒక్క అడుగు అంటూ రాయుడు ట్వీట్‌లో రాసుకొచ్చారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా చూడాలనే మా కలకి ఆయన ఒక్క అడుగు దూరంలో ఉన్నారు. జనసేనలో భాగమైన ప్రతి ఒక్కరికీ ఇది గొప్పరోజు అని అంబటి రాయుడు ట్వీట్ చేశారు. ఐపీఎల్ సహా అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్న తర్వాత అంబటి రాయుడు.. వైసీపీకి దగ్గరయ్యారు. ఆ పార్టీ నేతలతో కలిసి ఆడుదాం ఆంధ్ర వంటి కార్యక్రమాల్లోనూ పాలుపంచుకున్నారు. గతేడాది డిసెంబర్ సమయంలో వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో కూడా చేరారు. అయితే వైసీపీలో చేరిన అంబటి రాయుడు.. ఎక్కువ కాలం ఆ పార్టీలో కొనసాగలేకపోయారు. కేవలం వారం రోజుల వ్యవధిలోనే వైసీపీకి రాజీనామా చేసిన అంబటి రాయుడు.. ఆ తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసి ఆ పార్టీలో చేరిపోయారు. మొన్న జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయానికి కృషి చేశారు. ఇక ఎన్నికల్లో కూటమి గ్రాండ్ సక్సెస్ కావటంతో.. పవన్ కళ్యాణ్‌కు అభినందనలు తెలిపారు అంబటి రాయుడు. చంద్రబాబు మంత్రివర్గంలో చేరిన పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు. డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారని.. ముఖ్యమంత్రి అయ్యేందుకు కేవలం అడుగు దూరంలో ఉన్నారంటూ పవన్ కళ్యాణ్‌ను కొనియాడారు. ఇక రాయుడు ట్వీట్ వైరల్ కాగా.. జనసేన అభిమానులు దీనిని రీట్వీట్ చేస్తున్నారు.

# మంత్రులకు నేడు శాఖలు కేటాయింపు



**● రాష్ట్ర పునర్నిర్మాణంలో మంత్రులదే కీలక బాధ్యత ● ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ**

అమరావతి: జగన్ నాశనం చేసిన వ్యవస్థలను బాగు చేయాలని, రాష్ట్ర పునర్నిర్మాణంలో మంత్రులదే కీలక బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులతో చంద్రబాబు సమావేశమయ్యారు.ఓఎస్డీలు, పీఏలు, పీఎస్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. వైకాపా ప్రభుత్వంలో మంత్రుల వద్ద పనిచేసిన వారిని చేర్చుకోవద్దు. శాఖలవారీగా శ్వేతపత్రాలు సిద్ధం చేసి ప్రజలముందు ఉంచుదాం అంటూ పరిపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

తాను సీఎంగా ఉన్నప్పటి పరిస్థితి, ఇప్పటి పరిస్థితిపై విశ్లేషించారు. మంత్రుల అభీష్టాలు, వారి సమర్థత మేరకు రేపటిలోగా శాఖలు కేటాయిస్తానని స్పష్టం చేశారు. ఇచ్చిన శాఖకు పూర్తి స్థాయి న్యాయం చేయాల్సిన బాధ్యత మంత్రులదేనన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మేలు చేయాలని సూచించారు.

## నేడు వెంకన్నని దర్శించుకోనున్న చంద్రబాబు ఫ్యామిలీ



తిరుపతి.... ప్రమాణ స్వీకారం చేసాక ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతికి వెళ్లారు. కుటుంబ సమేతంగా గురువారం శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుపతికి బయలుదేరి రాత్రి 9 గంటలకు రేణిగుంట ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని రోడ్డు మార్గంలో తిరుమలకు వెళ్లారు. తిరుమలలోని శ్రీగాయత్రి గెస్ట్ హౌస్‌లో సీఎం చంద్రబాబు రాత్రి బస చేసి.. గురువారం (జూన్ 13) ఉదయం శ్రీవెంకటేశ్వరస్వామిని చంద్రబాబు, ఆయన కుటుంబం దర్శించుకోనుంది. తిరుమలోని శ్రీ భూవరాహ స్వామి ఆలయాన్ని కూడా చంద్రబాబు, కుటుంబ సభ్యులు దర్శించుకోనున్నారు.

## మారని పోలీసుల తీరు!

తిరుమల: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు (గురువారం) ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. తిరుమల చేరుకొని అతిథి గృహం వద్ద బస చేశారు. సీఎం చంద్రబాబు బస చేసే అతిథి గృహం పక్కన పరదాలు కట్టారు. ఈ అంశంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఇక్కడ పరదాలు ఎందుకు కట్టారు..? అని ప్రశ్నించారు. ఈ పోలీసులు మారరు..? ఎన్నిసార్లు చెప్పిన వినిపించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పోలీసు శాఖను ప్రక్షాళన చేయాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయ పడ్డారు. తిరుమలలో ఓ వైపు వర్షం పడుతోంది. అయినప్పటికీ సీఎం చంద్రబాబును చూసేందుకు కార్యకర్తలు తరలి వచ్చారు. వారి వద్దకెళ్లి నారా లోకేశ్ మాట్లాడారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

**EE, డివిజన్-29, సికింద్రాబాద్, GHMC, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన**

**నిట్ నెం.07/EE-Div.29/SBZ/GHMC/2024-25,** **తేదీ: 11-06-2024**

**పని పేరు:** (1) & (2) RUBలు, బౌద్ధనగర్ వార్డు 146, మెట్టుగూడ వార్డ్-144, (3) వద్ద నీటి స్తబ్దతను నివారించడానికి సబ్‌మెర్సిబుల్ నాన్ క్లాగ్ పంపుల సరఫరా మరియు సంస్థాపన అడిక్‌మెట్ ఫ్లైఓవర్, తార్నాక, వార్డు-143, డివిజన్-29 సికింద్రాబాద్, GHMC కింద గోడౌన్ నిర్మాణం. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 39.30 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేదీ మరియు సమయం : 12**-06-2024 మ॥ 12.00 గం॥ల నుండి 15-06-2024 మ॥ 12.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, GHMC, సికింద్రాబాద్, సెల్: 9936550657. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును

సం॥- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, సికింద్రాబాద్, GHMC

DIPR.RO.No.447-PP/CL/Advt/1/2024-25 , Dt : 12-05-2024

**తెలంగాణ ప్రభుత్వం**
**పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ విభాగము, జల్లా పంచాయత్ రాజ్ ఇంజనీర్, కొత్తగూడెం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

**నిట్ నెం. 01/2024-25 to 05/2024 -25,** **తేదీ: 11-06-2024**

ఈ దిగువ సంతకందారుచే FDR & CDP MLC పథకముల క్రింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని (04) పనుల కొరకు గాను అంచనా విలువ రూ. 41.80 లక్షలు ఆన్‌లైన్‌లో రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి పిలువబడుచున్నవి. ECV, EMD వివరములు https://tender.telangana.gov.in నందు తేది: 18-06-2024 నుండి లభించును. భవిష్యత్తులో ఏవైనా సవరణలు, నిబంధనలలో మార్పులు ఉన్నచో పై వెబ్‌సైట్ నుండి మాత్రమే ప్రచురించబడును. సంప్ర॥ ఫోన్ నెం. 08744-242751.

సం॥- డిస్ట్రిక్ట్ పిఆర్ ఇంజనీర్, పిఐయు కొత్తగూడెం

DIPR.RO.No.44-DP/CL/Advt/1/2024-25 , Dt : 12-05 -2024

**THE COSMOS CO-OP. BANK LTD.**
(Multistate Scheduled Bank)
**Registered Office :** 'Cosmos Tower', Plot No. 6, S.No. 132/B, ICS Colony, University Road, Ganeshkhind, Pune - 411 007.

**NOTICE OF ANNUAL GENERAL MEETING (FOR MEMBERS ONLY)**

The 118th Annual General Meeting of the members of **The Cosmos Co-operative Bank Ltd.** will be held on **Friday, 28th June, 2024 at 5.30 p.m. at Hotel Central Park, 1265, Apte Road, Opp. Hotel Ramee Grand, Pune-411004** for transacting following business. Your presence therefore is highly solicited.

**Agenda of the Meeting:**

1. To confirm the minutes of the 117th Annual General Meeting held on 10th July 2023 and Special General Meeting held on 30th December 2023.
2. A) To Consider and adopt,
   i) Annual Report for the financial year 2023-2024
   ii) Profit & Loss Account for the year ended 31st March 2024.
   iii) Balance Sheet as on 31st March 2024.
   B) To review the actual utilisation of reserves and other funds during the financial year 2023-2024.
3. To consider and approve the appropriation of profit for the financial year 2023-2024 as proposed by the Board of Directors.
4. To consider the Report of Statutory Auditors and compliance thereof for the financial year 2023-2024.
5. As per approval from Reserve Bank of India, to appoint Statutory Auditors for the year 2024-2025 and to authorize Board of Directors to decide their remuneration.
6. To take note of the loans and advances outstanding from the Directors and their relatives during the year 2023-2024 ( pursuant to section 39(3) of the Multistate Co-operative Societies Act, 2002).
7. To consider and adopt amendments proposed by Board of Directors to the existing Bye-laws of the Bank (Subject to approval from Reserve Bank of India and Central Registrar, New Delhi).
8. To sanction leave of absence to members who are not able to attend the 118th Annual General Meeting.
9. Any other matter, with the permission of the Chair.

By the order of Board of Directors,

**Date:** 8th June, 2024
Pune

**Mrs. Apekshita Thipsay**
**Managing Director**

**Notes**

1. The meeting shall commence at 5.30 p.m. sharp. If the required quorum of the members is not present at the commencement of the meeting, it shall be adjourned. The adjourned meeting will resume business on the same day, at the same place at 6.00 p.m., irrespective of the quorum, in which, only the business mentioned in the Notice of the Meeting shall be transacted.
2. All documents and information relating to the business to be transacted at this Annual General Meeting to be held on 28th June 2024 will be available at Bank's Head Office up to Friday, 21st June 2024 on working days, between 11.00 a.m. to 4.00 p.m..
3. Members are requested to submit their queries, if any, regarding the business to be transacted at this Annual General Meeting, in writing at the Bank's Head Office up to Friday, 21st June 2024 on working days, between 11.00 a.m. to 4.00 p.m.
4. Bank's Annual Report for FY 2023-2024 will be available on Bank's website (www.cosmosbank.com). Members will be provided with hard copy of the Annual Report through the home branch, upon written request.
5. Members are requested to carry their Membership Photo Identity Card for the meeting. Those members who have not collected their Photo Identity Cards may contact their home branch for the same.

**Notice regarding continuation of Membership**

**As per Bye-law No. 7 (iv)(b) if member has availed facilities and services of Bank for 2 consecutive years without complying to Bye-law No. 4 (xxix) (a), he/she will be disqualified as a Member. As per Bank's Bye-law No. 4 (xxix) (a) Member should maintain average quarterly balance of ₹ 5000/- in their current/savings account or total fixed or other deposits of ₹ 5000/- or loan facility aggregating to ₹ 5000/-. Hence, the Members who have not complied with the aforesaid criteria, should ensure compliance immediately to avoid disqualification.**

సూర్య
హైదరాబాద్
గురువారం
13 జూన్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

రక్తాన్ని ఏ ప్రయోగశాలలో కూడా తయారు చేయగల శాస్త్రసాంకేతిక పద్ధతులు ఇంకా రాలేదు. రక్తానికి మరో ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన వేళ, పలు తీవ్ర అనారోగ్య సమయాల్లో, ప్రసవ సమయాల్లో, సంక్లిష్ట శస్త్రచికిత్స చేసే క్షణాల్లో, ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడే వ్యక్తులకు సురక్షిత రక్తం లేదా రక్త ఉత్పత్తులు అందించుట అత్యవసరంగా జరిగితేనే ప్రాణాలు నిలుస్తాయి. రక్తదాతలు మాత్రమే ఇలాంటి అమూల్య ప్రాణాలు నిలిపే దైవ సమాన సేవలను అందించగలరు. రక్తదాన యజ్ఞం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, దాతలను సముచితంగా

## యువ భారతంలో రక్త కొరత దేనికి సంకేతం

గుర్తించి ప్రోత్సహించడం, రక్తదానం పట్ల అపోహలను తొలగించడం కోసం "ఐరాస - రెడ్క్రాస్ సొసైటీ"లు సంయుక్తంగా ప్రతి ఏట 14 జూన్ రోజున 'ప్రపంచ రక్తదాతల దినం (వరల్డ్ బ్లడ్ డోనార్ డే)' పాటించుట జరుగుతుంది. 2005లో ప్రారంభమైన "ప్రపంచ రక్తదాతల దినం" వేదికగా 192 దేశాలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రచారాలు ప్రారంభించాయి. సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోయే అభాగ్యుల పట్ల సహానుభూతిని ప్రదర్శిస్తూ, ప్రతి ఏట కనీసం 2 - 3 సార్లు అయినా రక్తదానం చేసే అలవాటును ప్రతి ఒక్కరు, ముఖ్యంగా యువత చేసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతున్నది. రక్తం ఏ, బి, ఏబి, ఓ అనబడే నాలుగు రకాలుగా ఉంటుందని కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత 'కార్ల్ లాండ్స్టేనర్' జన్మదినం (14 జూన్ 1868) సందర్భంగా ఈ "ప్రపంచ రక్తదాతల దినం" నిర్వహించుట జరుగుతున్నది. ప్రభుత్వాలు, వైద్యరంగం, స్వచ్ఛంధ సంస్థలు రక్తదాన శిబిరాల ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలి. రక్తం నిలువ చేయడం, రక్త పరీక్షల నిర్వహణ, రక్తనిధి కేంద్రాల స్థాపన, రక్త సేకరణ, అందరికీ అందుబాటులో ఉంచడం లాంటి అంశాలకు అధిక ప్రాధాన్యతలు ఇవ్వాలి. రక్తదాతలు సేవా గుణంతో మిలియన్ల ప్రాణాలు నిలపడం, సరైన జీవనాన్ని గడిపేలా సహకరించడం జరుగుతున్నది. ప్రపంచ దేశాలన్నింటిలో రక్తదానం అత్యవసరం అయ్యింది. విశ్వమంతటా రక్త కొరత ఉంది. అధిక జనాభాగల అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాల్లో రక్త కొరత తీవ్రంగా ఉంది. ప్రపంచ రక్తదాతల దినం-2024 నినాదంగా 'రెండు దశాబ్దాల దాన యజ్ఞం, నిస్వార్థ రక్తదాతలకు కృతజ్ఞతలు' అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. స్వచ్ఛంధ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపడం, కొత్త దాతలను ఆహ్వానించడం, డబ్బు కోసం రక్తదానం చేసే వారిని నిరోధించడం, రక్తదాన ప్రాముఖ్యతను వివరించడం, యువత రక్తదాతలుగా ప్రజారోగ్య పరిరక్షణలో మానవీయతను చాటడం లాంటి పలు ప్రచారాలను నిర్వహించాలి. రక్తంతో పాటు రక్త ఉత్పత్తులైన ప్లేట్లెట్లు, ప్లాస్మా, క్రయో, తెల్ల/ఎర్ర (ఎరిత్రోసైట్స్, ల్యూకోసైట్స్) రక్తకణాలు- గ్రాన్యులోసైట్స్ లాంటివి కూడా రోగులకు అత్యవసరంగా అందించడం జరుగుతుంది. భారతదేశంలో 5 కోట్ల యూనిట్ల రక్తం అవసరం ఉండగా 3 కోట్ల యూనిట్ల మాత్రమే రక్తదాతల ద్వారా లభిస్తున్నది. ప్రతి రోజు 38,000 రక్తదానాలు జరగాల్సి ఉంది. సంపూర్ణ ఆరోగ్యం, 50 కిలోలు మించి బరువు, 18 - 65 ఏండ్ల వయస్సు, డెసిలీటర్ రక్తంలో 12.5 గ్రాముల హిమోగ్లోబిన్ లాంటి అర్హతలు కలిగిన ప్రతి ఒక్కరు ప్రతి 3 మాసాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. హెచ్ఐవి, గుండె జబ్బులు, హెపటైటిస్ బి, రాబిస్, గర్భిణులు, నిత్యం ఆల్కహాల్ సేవించే వారు, రొమ్ముపాలు ఇచ్చే తల్లులు, తీవ్ర ఆనారోగ్యం నుంచి కోలుకున్నవారు, ఫిట్స్, టిబి, ఎలర్జీ, అస్తమా లాంటి లక్షణాలు ఉన్నవారు రక్తదానం చేయకూడదు. రక్తదానంతో ప్రాణాలనే కానుకగా ఇవ్వవచ్చు. మరే ప్రత్యామ్నాయం లేని అత్యంత విలువైన రక్తాన్ని దానం చేయడానికి 10 - 15 నిమిషాల సమయం మాత్రమే పడుతుంది. భారతీయ యువత స్వచ్ఛందంగా కనీసం ఏడాదికి 2 - 3 సార్లు అయినా రక్తదానం చేస్తూ, అవసరార్థుల ప్రాణాలను కాపాడుదాం. రక్తదానమే మహాదానమని నినదిద్దాం.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# సంకీర్ణ ప్రభుత్వంలో ఏపీ విభజన హామీలు నెరవేరేనా?

● ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో ఏపి సిఎం చంద్రబాబుదే కీలకపాత్ర ● జగన్ బలహీనతల కారణంగా మోదీ ప్రభుత్వానికి అన్నివిధాల సహకారం ● ఈ సారైనా రాష్ట్ర విభజన సమయాన ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేనా? ● బీజేపీ దారిలోకి చంద్రబాబును తెచ్చుకోవటానికి పవన్ కళ్యాణ్ పావు ● నేడు అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చటం బాబుకు మామూలు విషయం కాదు

కిశోర్ ప్రసాద్
9849328496.

మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మోదీ నాయకత్వంలో బీజేపీ,ఎన్డీయేలు తీవ్ర ప్రయత్నాలు చేసాయి.కానీ సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీ సాధించటంలో విఫలం అయ్యారు. చివరకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన పవన్ కళ్యాణ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సహకారంతో మొన్న ఆదివారం మోదీ ప్రభుత్వ కొలువు తీరింది .వీరికి ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకపాత్ర వహించే అవకాశం వచ్చింది. అయినప్పటికీ, చంద్రబాబుపై ఇదివరలో ఉన్న అవినీతి కేసుల వల్ల మోదీపై ప్రభావం చూపలేక పోయ్యారు. గతంలోనే రాష్ట్ర విభజన సందర్భంలో బీజేపీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చనందున మోదీ ప్రభుత్వంపై చంద్రబాబు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఓటమి చెందారు.ఫలితంగా చివరకు 5 ఏళ్ళు అధికారానికి దూరమై నానా కష్టాలు పడ్డారు. అదే బలహీనతలతో జగన్ సర్కార్ మోదీ ప్రభుత్వానికి అన్నివిధాల సహకరించింది. నిజానికి మోదికి చంద్రబాబు, జగన్, పవన్ మనసులో ఏమనుకున్నా ఆచరణ వరకు వచ్చే సరికి ఈ ముగ్గురూ మోదీకి వీర విధేయ భక్తులే. అందువల్ల వీరు రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ సీట్లు సాధించినా మొన్నటి వరకు బీజేపీకి తిరుగు లేని మెజర్టీ పార్లమెంటులో ఉన్నందువల్ల జగన్,చంద్రబాబులను మోదీ అసలు లక్ష్య పెట్టలేదు. చంద్రబాబును జగన్ జైలులో పెట్టినప్పుడు లోకేష్ మోదీ,అమిత్ షా సహకారం కోసం డిల్లీలో రోజుల తరబడి మకాం వేసి ప్రయత్నించినా కనీసం అతనికి అపాయింట్ మెంట్ కూడా ఇవ్వ లేదు. చంద్రబాబును బీజేపీ దారిలోకి తెచ్చుకోవటానికి పవన్ కళ్యాణ్ ఉపయోగపడ్డాడు.ఇప్పుడు బాబు కలయిక నామమాత్రమే. ఆంధ్రప్రదేశ్ ప్రధాన సమస్యలు ఏపీ గత పదేళ్ళలో పరిష్కారం కాలేదు.ప్రస్తుతం చంధ్రబాబు కింగ్ మేకర్ అయ్యాడు.కేంద్రం బాబుకు రెడ్ కార్పెట్ తో స్వాగతం పలికింది. గనుక రాష్ట్ర రాజధాని,పోలవరం ప్రాజెక్ట్,రైల్వే జోన్,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా ఆపటం,రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్,వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సరిపడిన నిధులు మొదలైనవి బాబు తన సుధీర్ఘ రాజకీయ అనుభవంతో సాధించ గలడా?మోదీని ఒప్పించగలడా? అనేది ప్రజలకున్న సందేహం. పైగా జగన్ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల మేరకు సంక్షేమ కార్యక్రమాల అమలుకే నిధులు సరిపోక జగన్



హయాంలో దాదాపు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టే స్థాయికి రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. మొన్న చంద్రబాబు జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాల కంటే ధీటుగా అనేక హామీలు ఇచ్చాడు. ఇప్పుడు అధికారం చేపట్టి ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు,ప్రజలకు విద్యా, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చటం,రాష్ట్రంలో ఆర్థికంగా, పారిశ్రామికంగా తీర్చిదిద్దటం మొదలైన అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చటం మామూలు విషయం కాదు. వీటికి నిధులు ఏలా సమకూరుస్తారో బాబు ప్రజలకు చెప్పలేదు. పైగా బాబు ఇచ్చిన హామీలకు పవన్ కళ్యాణ్ పూచీపడ్డాడు. ఆయనకు ఇంతవరకు ప్రశ్నించటమే తప్ప పరిపాలనా అనుభంలేదు.ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం సహకారం తప్పనిసరి. అందుకే చంద్రబాబు మొన్న ఎన్డీయే సమావేశంలో (పాత మాన,అవమానాలు దిగమింగి) మోదీని ఇంద్రుడూ,చెంద్రుడూ అంటూ ఆకాశానికి ఎత్తారు,పొగడ్తల వర్షం కురిపించారు.మోడీని ఎన్నుకునే తరుణంలోనే చంద్రబాబు మాట్లాడుతూ "గతంలో అనేకమంది నాయకులు దేశాన్ని పాలించినా మోడీ హయాంలోనే మన దేశం అంతర్జాతీయ ఖ్యాతినార్జించిందని" ప్రశంసలతో ముంచెత్తారు. "మోడీ, అమిత్ షా లతో సహా బీజేపీ కేంద్ర నాయకులు వచ్చి ఉమ్మడి ప్రచారంలో పాల్గొన్న కారణంగానే ప్రజల్లో కేంద్రం మనతో వుందనే నమ్మకం ప్రజలకు కలిగిందని" వ్యాఖ్యానించారు. ఇక జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ "మోదీ వుంటే భారతదేశం ఎవరి ముందూ తల వంచే పరిస్థితి రాదని" ప్రత్యేకంగా కీర్తించారుమరోవైపు అనేక సార్లు పార్టీలను ఫిరాయించి పల్టీలు కొట్టడంలో సిద్ధహస్తుడు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా చంద్రబాబుతో పాటు కింగ్ మేకరే.కానీ ఆయన మొన్న ఎన్డీఏ సమావేశంలోనూ, మొన్న బీహార్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మోదీకి పాదాభివందనం చేయటానికి తపించాడు. ఇలా ప్రయత్నించటం ఇది రెండవ సారి. మోదీ మర్యాద కోసం ఆ అవస్థ నుండి ఆయనను నిలవరించారు.నితీశ్ లాంటి సీనియర్ నాయకుడు మోదీ కాళ్లు పట్టుకోవాలనుకోవడం బీహార్ ప్రజలకు మింగుడు పడటం లేదని మృత్యుంజయ తివారి అనే సీనియర్ నాయకుడు వ్యాఖ్యానించారు కూడా. అయినా ఇలాంటి విమర్శలను దులిపేసుకోవటం ఈనాటి రాజకీయ నాయకులకు మామూలే.గతంలో ఈ పెద్దమనిషే బీహారుకు స్పెషల్ స్టేటస్ కోసం మోదీని డిమాండ్ చేసిన నాయకుడే. ఈ ప్రత్యేక పరిస్థితుల్లో కింగ్ మేకర్ హోదాలో నితీషి కుమార్ మరోసారి ఈ డిమాండ్ పెద్దగలరా?అందుకు మోదీ అవకాశం ఇస్తారా? పైగా మోదీ స్వభావం తెలిసిన వారికి ఇది మామూలే.రాష్ట్రాలు స్వయంగా అభివృద్ధచెందడాన్ని మోది సహించరు. స్వపక్ష రాష్ట్రమైనా,విపక్ష రాషట్రమైనా ఒకటే. తాను చెప్పినట్లే నడుచుకోవాలి. వాటికి రాజ్యాంగమిచ్చిన పాలనా స్వేచ్ఛను హరించటంలో బహునేర్పరి. అందుకు గవర్నర్ల వ్యవస్థను,ఈడీ, సీబీఐ,ఐటీ మొదలైన దర్యాప్తు సంస్థలను విచక్షణా రహితంగా ఉపయోగిస్తారు. అందుకు ఉదాహారణలు కోకొల్లలు. డిల్లీ, తమిళనాడు, కేరళ, కర్నాటక,తెలంగాణ, పశ్చిమ బెంగాల్, పంజాబ్ మొదలైనవి. అవసరం ఐతే తనకు మెజార్టీ లేకున్న అధికార ఎంఎల్యేలను కొనడం,లేదా అవినీతి ఆరోపణలతో దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించి బెధిరించటం. లొంగితే వాషింగ్ పౌడర్ నిర్మా? లేక పోకతే జైళ్ళపాలు. కనీసం బేయిల్ కూడా రాకుండా కేసులు,సెక్షన్లతో ఇరికించటం మోదీ ప్రభుత్వానికి రివాజు.ఇందుకు ఆప్ అధినేత డిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్,ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి సోరెన్ తాజా ఉదాహరణలు. మొత్తంపైన బీజేపీ కేంద్రంలో తన మనుగడ కోసం మిత్రపక్షాల మద్దత్తు పై ఆధారపడుతుంది గనుక, తమ కోర్కెలపై ఒత్తిడి చేసే అవకాశం పెరుగుతుందని ప్రజల భావిస్తున్నారు.అయితే ఇంత వరకు చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్,నితీష్ కుమార్ మోదీకి మద్ధత్తు ఇస్తున్నందుకు ఏమేమి షరతులు విధించారో ఇంతవరకు ఇరుపక్షాలు కూడా ప్రజలకు వెల్లడించ లేదు. గతంలో మాదిరి ఇచ్చిన బాసలు నెరవేరలేదు. ఈ సారైనా తమ డిమాండ్లను సాధించుకుంటారా?లేక తమను నమ్మిన ప్రజల భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తారా! మరికొంత కాలం వేచి చూడవలసిందే.

# ఉద్యమం కొనసాగుతోందా...? ఉద్యమ పార్టీ భవిష్యత్తు ఏమిటి

● నాడు బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పక్షాల మధ్య ఓట్ల తేడా కేవలం 2% లోపే ● అప్రతిహాతంగా ఏలిన భారత రాష్ట్ర సమితి కి ఒక్క ఎంపీ సీటూ దక్కని వైనం ● ఎంపీ ఎన్నికలలో అనూహ్యంగా బి.జె.పి 13.9% నుంచి 35.85% శాతానికి ఎగబాకింది ● అసెంబ్లీ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ 39 స్థానాలకే పరిమితం ● 7 చోట్ల బి.ఆర్.ఎస్ పార్టీ తన డిపాజిట్లను కోల్పోవటం ఆందోళన కలిగించేదే



డి. పాపారావు
9866179615


జూన్ 4వ తేదీన వెలువడిన పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలలో తెలంగాణలోని 17 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ 8 సీట్లను, బి.జె.పి 8 సీట్లను, ఎమ్.ఐ.ఎమ్ 1 సీటును గెలుచుకున్నాయి. కాగా, 2014లో తెలంగాణ ఆవిర్భావం తర్వాత 10 సంవత్సరాల పాటు అంటే 2023 డిసెంబర్ వరకూ తెలంగాణాని అప్రతిహాతంగా ఏలిన భారత రాష్ట్ర సమితి (టి.ఆర్.ఎస్) కు ఈ పార్లమెంటరీ ఎన్నికలలో ఒక్క స్థానం కూడా దక్కకపోవడం గమనార్హం. కాగా, ఈ పార్లమెంటరీ ఎన్నికలకు కేవలం 6%-%7 నెలల ముందర జరిగిన అంసెంబ్లీ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ 39 స్థానాలను గెలుచుకుంది. కాగా, ఈ ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గెలుపు కోసం కావల్సిన మ్యాజిక్ సంఖ్యకు కేవలం 4 సీట్లు మాత్రమే అధికంగా మొత్తం 64 సీట్లను తెచ్చుకుంది. కాగా, నాడు బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పక్షాల మధ్య ఓట్ల తేడా కేవలం 2% లోపే. కాగా, 6 నెలల అనంతరం నేడు జూన్ 4న వెలువడిన పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలలో బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ల ఓట్ల శాతంలో భారీ తేడా వచ్చింది. అసెంబ్లీ ఎన్నికలలో 37.35% ఓట్లు తెచ్చుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ తర్వాతి పార్లమెంటరీ ఎన్నికలలో కేవలం 16.68% ఓట్లకు పడిపోయింది. కాగా, ఈ రెండు ఎన్నికల క్రమంలో కాంగ్రెస్ ఓట్ల శాతం పార్లమెంట్ ఎన్నికలలో కొద్దిమేర పెరిగింది. కాగా, అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంటరీ ఎన్నికలలో అనూహ్యంగా బి.జె.పి ఓట్ల శాతం 13.9% నుంచి 35.85% శాతానికి పెరిగిపోయింది. అలాగే అసెంబ్లీ ఎన్నికలలో కేవలం 8 స్థానాలు (2018 నాటి కంటే మెరుగైన స్థితే అయినా!) గెలుచుకున్న బి.జె.పి, తర్వాతి పార్లమెంట్ ఎన్నికలలో మొత్తం 17 స్థానాలలోని దరిదాపు సగం అంటే 8 గెలుచుకోవడం కూడా ఆశ్చర్యకరమే.!! ఈ క్రమంలోనే తెలంగాణలో పెద్ద చర్చకు తెరలేచింది. మొదటగా, అసెంబ్లీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం 6 నెలల కాలంలోనే తన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం అయిందనే భావనను ప్రజలకు కలిగించింది. కాగా, ఈ క్రమంలో పార్లమెంటరీ ఎన్నికల ప్రచారానికి గాను తన బస్సు యాత్రతో పర్యటించిన కె.సి.ఆర్కు లభించిన ఆదరణ అపూర్వం. అంటే దీనర్థం %-% అసెంబ్లీ ఎన్నికల క్రమంలో కొద్దిమేర పల్చబడ్డ తన ప్రభను తిరిగి భర్తీ చేసుకొని %-% మరింత బలంతో బి.ఆర్.ఎస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలను సాధించగలదనే వాతావరణం ఏర్పడిరది. అయితే, పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలు %-% ఈ అంచనాలను పూర్తిగా తలక్రిందులు చేసాయి. మరి దీనికి కారణం ఏమిటి ? బి.ఆర్.ఎస్ అనేది జాతీయ పార్టీగా తనను నమోదు చేసుకున్నప్పటికీ ప్రజలు ఇంకా దానిని పూర్తి స్థాయిలో జాతీయ పార్టీగా భావించకపోవడమా ? ప్రజలు ప్రస్తుత పార్లమెంటరీ ఎన్నికలను తెలంగాణకు పరిమితమైన బి.ఆర్.ఎస్కు సంబంధం లేని, కాంగ్రెస్ బి.జె.పిలు అనే జాతీయ పార్టీల మధ్య వైరుధ్యంగా మాత్రమే చూసారా ? అంటే, అసెంబ్లీ ఎన్నికల తర్వాత బి.ఆర్.ఎస్, కె.సి.ఆర్ లు తెలంగాణను పాలించేందుకు తప్పనిసరి అవసరమని ప్రజానీకం భావించినా వారు తమ ఈ మనోభావాన్ని , గుర్తింపును ముందెప్పుడో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు పరిమితం చేసి చూసారా ? అందుచేతనే కాంగ్రెస్ పార్టీ 6 నెలల పాలనా, వాగ్దానాల వైఫల్యాలకు ప్రతిస్పందనగా జాతీయ పార్టీ అయిన బి.జె.పి వైపు ఈ పార్లమెంటరీ ఎన్నికలలో అనాలోచిన ప్రతిస్పందనగా మొగ్గారా ? లేదా, కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్నట్లుగా బి.ఆర్.ఎస్ నాయకత్వం , బి.జె.పిని మంచి చేసుకొనేందుకు పార్లమెంటరీ ఎన్నికలలో తమ ఓట్లను ఆ పార్టీకి గుండు గుత్తగా మళ్ళించి వేసారా ? కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చేస్తోన్న ఈ ఆరోపణ సారాంశం ఈ ఎన్నికలలో బి.జె.పి గెలిచిన 8 పార్లమెంటరీ స్థానాలలో , 7 చోట్ల బి.ఆర్.ఎస్ పార్టీ తన డిపాజిట్లను కోల్పోయిందనేది. బి.ఆర్.ఎస్ ఓట్లు బి.జె.పి కి బదిలీ కాని పక్షంలో నిన్నా మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో ఓడినప్పటికీ మంచి ఫలితాలను చూపిన బి.ఆర్.ఎస్ కు ఇటువంటి దుస్థితి రాదనేది ఆ వాదన.కాగా, పై తర్కమే నిజమైతే లక్షల సంఖ్యలోనే ఈ 8 నియోజకవర్గాలలో బి.ఆర్.ఎస్ ఓట్లు బి.జె.పి కి బదిలీ అయ్యాయి అనుకోవాలి. కాగా, ఇన్ని లక్షల మందితో కూడిన వ్యవహారం %-% ఎన్నికల ఫలితాల పోస్టార్టం తర్వాత మాత్రమే బయటపడి ఉండే అవకాశం ఎంత మేరకు ఉంది ? నిజానికి, ఇంత పెద్ద స్థాయిలో ఒక పార్టీ తన ఓట్లను మరొక పార్టీకి అసలు ఏ గుట్టు చప్పుడూ లేకుండా... గుంభనంగా బదిలీ చేయడం సాధ్యం కాదనేది ఇంగితం. ప్రతి వ్యక్తి చేతిలోనూ ఒక మొబైల్ ఫోనూ... దానికి ఒక వీడియో, ఆడియో రికార్డింగ్ సదుపాయం ఉండగా ఈ వ్యవహారం అంత చడీ చప్పుడు లేకుండా జరిగే అవకాశమే లేదు. అయితే మరి ఏం జరిగింది ?ఈ విషయంలో మనం ఇప్పటికిప్పుడు ఏ నిర్ధారణకూ రాలేకపోయినా ఈ ఉదంతం నుంచి కొన్ని సాధారణ అభిప్రాయాలకు రాగలం. దీనికి గాను మనకు దేశ రాజకీయ చరిత్రలో గతం తాలూకు కొన్ని ఉదాహరణలు పనికి వస్తాయి. ఇక్కడ ముఖ్యంగా మన సమకాలీన చరిత్రలోని పశ్చిమ బెంగాల్లో సి.పి.ఎమ్ పార్టీ అదోముఖగమనం గమనార్హం. సి.పి.ఎమ్ పార్టీ పశ్చిమ బెంగాల్లో 2011లో అధికారం కోల్పోయిన అనంతరం ఆ పార్టీ నాయకత్వం , కార్యకర్తలు , సానుభూతిపరులపై అధికారంలోకి వచ్చిన తృణమూల్ కాంగ్రెస్ భారీ ఎత్తున ప్రతీకార హింసకు పాల్పడిరది. ఈ క్రమంలో, సి.పి.ఎమ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులలో తీవ్ర అభద్రతా వాతావరణం అలుముకొంది. తక్షణ మనుగడే వారికి పెద్ద సమస్య అయ్యింది. ఈ క్రమంలోనే , వారు ఒక ప్రక్కన %-% ఆత్మ రక్షణ... మరో ప్రక్కన తిరిగి తాము అధికారంలోకి రాగల భవిష్యత్తులోని ఒకానొక మంచి రోజు కోసం ఆ రోజు వరకు తమను కాపాడగల, శక్తివంతమైన అండగా బి.జె.పిలో ఆశ్రయం పొందే ప్రయత్నం చేసారన్నది నిజం. ఈ మొత్తం పరిణామంలో %-% పశ్చిమ బెంగాల్లోని సి.పి.ఎమ్ ఓటు బ్యాంకు 2016 అసెంబ్లీ ఎన్నికలలోని 26.6% నుంచి... 2019లోని పార్లమెంటరీ ఎన్నికల నాటికి 7.5% శాతానికి దారుణంగా పడిపోయింది. మరో ప్రక్కన ఆ రాష్ట్రంలో బి.జె.పి ఓటు బ్యాంకు 2016 అసెంబ్లీ 2019 పార్లమెంట్ ఎన్నికల మధ్యన 10.16% నుంచి 40.7% శాతానికి పెరిగింది..!! అదీ విషయం..!!! ఈ పరిణామం గురించే మాట్లాడుతూ బెంగాల్కి చెందిన వామపక్ష రాజకీయవేత్త అయిన అయేష ఖాతున్ ఇలా అన్నారు : "(బెంగాల్) వామపక్ష కార్యకర్తలు తాము ముందస్తుగా బి.జె.పి బలాన్ని , ఓట్ల శాతాన్ని పెంచగలం అనీ... ఈ క్రమంలో అంతిమంగా బెంగాల్ రాజకీయ రంగస్థలంలో తృణమూల్ కాంగ్రెస్ అడ్డు తొలగిపోయిన తర్వాత తిరిగి తమ స్వంత (సి.పి.ఎమ్) పార్టీకి, మరలా తమ ఓట్లను బదిలీ చేసుకోగలమని ఆలోచించారు. అయితే వాస్తవ జీవితంలో ఇటువంటి ప్రక్రియ సాధ్యం కాదు". విత్తం, పుస్తకం పరోపగతం... అది గతమే అంటే పుస్తకాన్ని గానీ, డబ్బును గానీ ఇతరులకు అరువిస్తే ఇక ఆ తర్వాత వాటిని తిరిగి రాబట్టుకోలేము అన్న విధంగా, ఈ విషయంలో తాత్కాలిక ఆశ్రయం కోసం సి.పి.ఎమ్ నుంచి బి.జె.పికి బదిలీ అయిన ఓట్ల పరిస్థితి కూడా దరిదాపు అదేననేది నేటి 2024 లోని బెంగాల్ ముఖ చిత్రం చెబుతోంది.ఇక మరో ఉదాహరణ, మరో వామపక్షం అయిన సి.పి.ఐ "ఐక్యత, పోరాటం" పేరిట కాంగ్రెస్ పార్టీతో ఇందిరా గాంధీ హయాం వరకూ తలలో నాలుకలా కాంగ్రెస్తో కొనసాగింది. కాగా, ఈ ఎత్తుగడ లేదా వ్యూహంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవడం ద్వారా అంతిమంగా ఆ పార్టీని మరింత మరింతగా వామపక్ష దిశగా మరల్చుకుంటూ రాగలమనేది. సి.పి.ఐ తాలూకు ఈ అంచనాలకు పునాది నాడు 1960ల చివరిలో ప్రధాని ఇందిరా గాంధీ కామ్రేడ్ల వెన్నుదన్నుతో, అమలు జరిపిన వామపక్ష చర్యలైన %-% బ్యాంకుల జాతీయకరణ... రాజభరణాల రద్దు వంటి నిర్ణయాలు. అయితే, ఈ వ్యూహాన్ని అమలు జరిపే క్రమంలో కాంగ్రెస్ను తన దారిలోకి తెచ్చుకోవడం పోయి , నిజానికి తానే కాంగ్రెస్ ఉదారవాదానికి లోబడిపోయిందనేది సి.పి.ఐకి వచ్చిన అప్రతిష్ట. అలాగే, కాంగ్రెస్తో కొనసాగే క్రమంలో తన ఓటు బ్యాంకును కూడా కాంగ్రెస్కు హస్తగతం చేసేసి, తాను ప్రజా బలాన్ని కూడా కోల్పోయిందనేది సి.పి.ఐ గురించిన సాధారణ అంచనా. అంటే, సి.పి.ఐ కాంగ్రెస్తో దాని అభ్యుదయ భావాల అమలు క్రమంలో కలిసి ప్రయాణం చేయడం తప్పు అనేది రచయిత ఉద్దేశ్యం కాదు. అయితే కాంగ్రెస్ను మారుస్తామని బయలుదేరి అంతిమంగా తామే కాంగ్రెస్ దోవలోకి పోవడమే ఇక్కడ సి.పి.ఐ దురదృష్టం. ప్రస్తుత అంశంలో, ఈ సి.పి.ఐ %-% కాంగ్రెస్ ఉదంతం తాలూకు ప్రస్తావన అవసరం అనేది ముఖ్యంగా, ఒక పార్టీ గనుక తన వెనుకన వున్న ఓటర్లనో... లేదా ప్రజానీకాన్నో మరో రాజకీయ పక్షానికి దఖలు చేస్తే... ఆ పరిస్థితిని మరలా వెనక్కు తీసుకురాగలగడం దరిదాపు అసాధ్యం అనేందుకే ..!సి.పి.ఎమ్ జాతీయ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య గారు నాటి మితవాద పక్షం అయిన జనసంఘ్ వంటి దానితో ప్రయాణం సి.పి.ఎమ్కు చేటే చేస్తుందంటూ వ్రాసిన ఆయన రాజీనామా లేఖను కూడా ఇక్కడ గుర్తు చేయదల్చుకున్నాను.ఈ నేపథ్యంలో, ప్రస్తుతం తెలంగాణలో బి.ఆర్.ఎస్ పార్టీ, అసెంబ్లీ లోక్సభ ఎన్నికల మధ్యన భారీ ఎత్తున సీట్లు కోల్పోవడం ఎందుకు జరిగిందనేది కాసేపు ప్రక్కన పెడదాం. అసెంబ్లీ ఎన్నికల తర్వాత %-% కాంగ్రెస్ పార్టీ దూకుడు వలన స్థానిక సంస్థలలో తన అధికారాన్నీ... ప్రజా ప్రతినిధులనూ... మాజీ తాజా ఎమ్మెల్యేలు, ఎం.పిలను కోల్పోవడం ఒక ప్రక్కనా... కాళేశ్వరం విచారణ అంటూ కమిటీలు, ఫోన్ ట్యాపింగ్ విచారణ రూపంలో డిఫెన్స్లో పెట్టడం, ధరణి పోర్టల్ అవకతవకలని ఆరోపణలూ మరో ప్రక్కనా చతుర్ముఖ దాడితో బి.ఆర్.ఎస్ పార్టీయేకాక... దాని ఓటర్లు కూడా దిక్కు తోచని స్థితిలో పడిపోయారా ? ఈ క్రమంలోనే ఆత్మ రక్షణార్థం %-% శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లు బి.జె.పి వైపు మొగ్గారా ? లేదా కవిత కేసు విషయంలో %-% బి.జె.పి ని మెత్తబరిచేందుకు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకత్వమే ఈ ఆత్మహత్యకు పాల్పడ్డదా ? లేదా జన సామాన్యమే %-% 6 నెలల్లోనే కాంగ్రెస్తో విసిగి %-% పార్లమెంటరీ ఎన్నికలలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్కు విరుగుడు , మరో జాతీయ పార్టీ బి.జె.పియే అని భావించారా ? ఇవన్నీ , ప్రస్తుతానికి ప్రశ్నలే. అంతిమంగా , ఈ ప్రశ్నలకు అసలు సమాధానం ఏద్కెనా నిజానికి బి.ఆర్.ఎస్ పార్టీకి పొంచివున్న ముప్పు నేడు తన ప్రయత్న పూర్వకంగానో... అప్రయత్నంగానో... బి.జె.పికి జరిగిన ఓట్ల బదిలీ అన్న దానినించే..!!! తక్షణం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నిలద్రొక్కుకుని... తన ప్రాభవాన్ని... తెలంగాణ ప్రజలకు తన అనివార్యతను నిరూపించుకోవడం... నిర్ధారించుకోవడం %-% బి.ఆర్.ఎస్ పార్టీ ముందున్న అతి పెద్ద సవాలు. బహుశా ఈ సవాలు, నాడు ఆ పార్టీని స్థాపించుకున్న తర్వాత అది మొట్టమొదటిగా పోటీ చేసి ఘన విజయాలను సాధించిన నాటి స్థానిక సంస్థల ఎన్నికల ప్రస్థానాన్ని మరోసారి గుర్తు చేస్తుంది... తెలంగాణ ఉద్యమం ఇంకా కొనసాగవల్సి ఉందంటూ ఈ మధ్యన కె.సి.ఆర్ చెప్పి వుండడం కూడా ఈ సందర్భంలో గుర్తు చేసుకోవచ్చు...!!!

# అఘోరిస్తున్న విశ్వవిద్యాలయాలకు అడ్మిషన్లు రెండు సార్లు

● అశాంతి, అలజడులు, సుదీర్ఘ పోరాటాలకు నిలయంగా మారుతున్న తీరు ● బోధన, పరిశోధన, క్రమశిక్షణ మెరుగుపడాలంటే అధ్యాపకుల నియామకం తప్పని సరి ● ఆర్థిక వనరుల కేటాయింపు, పరిశోధన ప్రగతికి మార్గాలు అన్వేషించేది ఎన్నడు ● ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అధికారులు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ● ఈ కారణంగానే అనేక సీట్లు భర్తీ కాకుండా పోతున్న వైనాలు

డా. యం. సురేష్ బాబు
9989988912

ఊడిపోయే జుట్టు ఎంత ఒత్తిన ఏముందిలే అంటాడు సినారె, అయ్యవార్లు లేక, రీసర్చ్ గ్రాంటులు, బ్లాక్ గ్రాంట్స్ లేక శ్మశాన ప్రశాంతత నెలకొన్న విశ్వవిద్యాలయాలలో ఏడాదికి రెండు సార్లు అడ్మిషన్లని యూజీసీ ప్రకటించింది. గత పది సంవత్సరాలుగా దేశంలోని విశ్వవిద్యాలయాలలో చలనం లేకుండా పోయింది. విశ్వవిద్యాలయాల పరిస్థితి సమీక్షించుకుంటే అశాంతి, అలజడులు, సుదీర్ఘ పోరాటాలకు ప్రధాన కారణం బోధన సిబ్బంది నియామకాలే అని గ్రహించగలం. బోధన, పరిశోధన, క్రమశిక్షణ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే అధ్యాపకులను నియమించాల్సిందే. విశ్వవిద్యాలయాలకు అద్భుతాలు సృష్టించే శక్తి ఉంది, విద్యారంగంలో అత్యంత కీలకం తరగతి బోధనేనని ఉపకులపతులు గ్రహించాలి. విద్యార్థులపై తరగతి బోధన విధానం తీవ్ర ప్రభావం చూపుతుంది, అధ్యాపకులు సైతం విద్యార్థులను ప్రభావితం చేసే విధంగా బోధన విధానాలు, సామర్థ్యాలు ఉన్నతీకరించుకోవాలి. విశ్వవిద్యాలయం పరీక్షల్లో అనేక మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉంది, అలాగే వివిధ వర్శిటీల్లో అమలులో ఉన్న పరీక్షల విధానం సమగ్ర అధ్యయనం చేసి విద్యార్థులకు లాభం చేకూర్చే పద్ధతిని అవలంబించుకోవాలి. విద్యా విధానంలో నాణ్యత తగ్గిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి, ప్రధానంగా పాలన, ఆర్థిక వనరుల కేటాయింపు, పరిశోధన ప్రగతి, ఏపీఐ స్కోర్, పర్ఫామెన్స్ బేస్డ్ అకడమిక్ స్కోర్ వంటి కీలకాంశాలు విద్యా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నేడు స్మశాన ప్రశాంతత నెలకొని ఉంది. ఉన్నత విద్యాధికారులు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తూ వీటిలో సీట్లు భర్తీ అయిన తర్వాత మొక్కుబడిగా అడ్మిషన్లు చేపడుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో సీట్ల భర్తీ జూన్ నెలలో ముగుస్తుంది, ఇక్కడ సెప్టెంబర్ అయినా అడ్మిషన్ ప్రక్రియ మొదలవదు. పరిస్థితి ఇలాగే ఉంటే 2030 నాటికి దేశంలో 80 శాతం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పడతాయి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇంజనీరింగ్ కళాశాల కనీసం ముప్పై శాతం సీట్లు భర్తీ కాక మూసివేశారు. డిప్లొమా విద్య ఇంకా దారుణంగా కేవలం 35 శాతం అడ్మిషన్లు అయింది అంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విశ్వవిద్యాలయాలకు మరింత స్వేచ్ఛను అందించినప్పుడే ఉన్నత విద్య, పరిశోధన రంగంలో నాణ్యత మెరుగుపడుతుంది అలాగే దేశీయ విశ్వవిద్యాలయాలలో విద్య పరిశోధన రంగంలో అంతర్జాతీయ విద్య సంస్థలతో పోటీ పడాలంటే రీసెర్చ్ గ్రాంట్లు, మైనర్, మేజర్ ప్రాజెక్టులు రూపకల్పన చేయాలి. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సెంటర్ ఆఫ్ పొటెన్షియల్ ఎక్సెలెన్స్ ఉన్న విభాగాలు ఒక్కటీ లేదు. దేశంలో ఉన్నత విద్య రంగానికి కేటాయిస్తున్న నిధులు ఇతర అన్ని రంగాల కంటే అత్యల్పంగా ఉంది. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో ఉన్నత విద్యారంగానికి కేటాయించే నిధులు పెంచడంతోపాటు వివిధ మార్పులకు అవకాశం కల్పించాలి . విశ్వవిద్యాలయాలు గుర్తింపులు ఇవ్వడాన్ని రద్దు చేసి, పరీక్షా విధానంలో సమూల మార్పులు తీసుకు వచ్చినప్పుడు విద్యా రంగంలో నాణ్యతతో కూడిన ప్రమాణాలు మెరుగుపడతాయి. విద్యారంగానికి దశాబ్దం క్రితం వరకు ఎంతో ప్రాధాన్యం ఉండేది, విశ్వవిద్యాలయాలు సమాజ ఉన్నతికి దోహదపడే



విధంగా ఉండాలి. పాఠ్య ప్రణాళిక రూపకల్పన, సిలబస్ నిర్ణయించడంలో, అమలులోకి తీసుకు రావడం అధ్యాపకుడి పాత్ర ప్రధానంగా ఉండి, జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, విలువలు పెంచేదిగా విద్య ప్రణాళిక ఉండాలి. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది అధ్యాపకులు లేకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వీటిలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించడానికి ప్రైవేటు కన్సల్టెన్సీలు ఉన్నాయి. లోపం ఎక్కడుంది గ్రహించకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. విద్యార్థిని కేంద్రీకృతం చేసుకొనే పద్ధతి ఈనాడు అవసరము, ఓపన్బేస్ ఎడ్యుకేషన్ విధానాన్ని విస్తృతపరిస్తే విద్యార్థి విజ్ఞాన స్థాయి మెరుగుపడుతుంది. సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది, అలాగే కోర్ ఇంజనీరింగ్ బ్రాంచీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొత్తగా ప్రవేశ పెడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లార్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సెక్యూరిటీ అంశాలు అధ్యాపకులు బోధించడానికి అకడమిక్ స్టాఫ్ కాలేజీలు లేవు, అధ్యాపకులకు వీటిపై నైపుణ్యత పెంపొందించుకొని బోధిస్తే ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చు. పరిశోధన ప్రాజెక్టులు కొన్ని మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతున్నాయి, వాటికి కారణం నిధులు నిలిపివేయడం లేదా తగ్గించడం జరుగుతుంది. ప్రభుత్వం అశాస్త్రీయమైన విధానాలు, జీవం లేని విద్య ప్రమాణాలు తో నైపుణ్యం లేని సమాజాన్ని తయారు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మెరుగైన జీతాలు లేక ప్రభుత్వ ఉపాధ్యాయులు, జీతాలే లేక ప్రైవేటు ఉపాధ్యాయులు కాలం వెలిబుచ్చుతున్నారు.

(మిగతా రేపటి సంచికలో)

సూర్య
హైదరాబాద్
గురువారం
13 జూన్ 2024


# కువైట్‌లో భారీ అగ్నిప్రమాదం : 40 మంది భారతీయులు మృతి

● మరో 50 మందికి పైగా బాధితులకు తీవ్ర గాయాల
● విదేశాంగ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి

కువైట్ : అరబ్ దేశం కువైట్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనంలో మంటలు చెలరేగి 41 మంది మృాఎతిచెందారు. వీరిలో 40 మంది భారతీయులే కావడం మరింత విషాదకరం. జీవనోపాధి కోసం సొంతవాళ్లకు దూరంగా వచ్చి ఓ కంపెనీలో పనిచేస్తున్న వీరంతా ఇలా దురదృాఎష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు.
దక్షిణ మంగాఫ్ నగరంలోని ఓ ఆరు అంతస్తుల భవనంలో బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రమాద సమయంలో భవనంలో 160 మంది ఉన్నారు. వీరంతా ఒకే కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలిపింది. తొలుత కిచన్లో ప్రారంభమైన మంటలు క్షణాల్లోనే భవనమంతా వ్యాపించినట్లు అధికారులు వెల్లడించారు.
ఈ ఘటనలో 35 మంది మంటల్లో కాలి సజీవదహనమవ్వగా.. మరో ఆరుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృాఎతుల్లో 40 మంది భారతీయులేనని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ప్రమాదంలో మరో 50 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో 30 మంది భారతీయులే. ఘటన జరిగిన భవనం కువైట్లోని అతిపెద్ద నిర్మాణ సంస్థకు చెందినదిగా తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలోని చాలా మంది నిద్రలో ఉన్నారు. దీంతో ప్రాణనష్టం ఎక్కువగా ఉన్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.
కువైట్ అగ్ని ప్రమాద ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 40 మందికి పైగా మరణించారని, మరో 50 మందికి పైగా బాధితులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరినట్లు తెలిసిందన్నారు. మృాఎతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే కువైట్లోని భారతీయ రాయబారి ఘటనా స్థలాన్ని సందర్శించారని.. బాధితులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రమాదంపై కువైట్ అధికారుల నుంచి మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు.



## ఒడిశా 15వ ముఖ్యమంత్రిగా

# మోహన్ మాఝీ

● మోహన్ చరణ్ మాఝీతో సీఎంగా ప్రమాణం చేయించిన గవర్నర్ ● డిప్యూటీ సీఎంలుగా కేవీ సింగ్ డియో, ప్రవతి పరిడాలు ప్రమాణం



భువనేశ్వరి... ఒడిశా కొత్త ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీ బుధవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ రఘుబర్ దాస్ ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, పలువురు ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ఉపముఖ్యమంత్రులుగా కేవీ సింగ్ డియో, ప్రవతి పరిడాలు ప్రమాణం చేశారు. భువనేశ్వర్లోని జనతా మైదానంలో ప్రమాణ స్వీకార వేడుక జరుగుతోంది.
ఒడిశాకు మోహన్ మాఝీ 15వ ముఖ్యమంత్రి. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి 30వేల మందికి పైగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. 67 ప్లటూన్ల పోలీసులు, యాంటీ టెర్రరిజం స్క్వాడ్తో భద్రతా ఏర్పాట్లు చేశారు.

## వారణాసిలో మోడీ ఓటమి నుంచి

# తప్పించుకున్నారు

### కేరళ పార్టీ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

తిరువనంతపురం: ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేసిన వారణాసిలో ఆయన ఓటమి నుంచి తప్పించుకున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కేరళలోని మలప్పురంలో ఓ సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. అయోధ్య ప్రజల చేతిలో భాజపా ఓడినట్లే వారణాసిలో మోదీ ఓడిపోయి ఉండేవారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి కావాల్సిన సీట్లు భాజపా ఒంటరిగా సాధించకపోవడానికి మోదీ నైతిక బాధ్యత వహించాలని రాహుల్ డిమాండ్ చేశారు.
ఎన్నికలకు ముందు రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు మాట్లాడారని, కానీ అదే రాజ్యాంగానికి ప్రమాణస్వీకారం వేళ మోదీ దండం పెట్టుకున్నారని వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు వారికి ఏం కావాలో ప్రధానికి స్పష్టంగా తెలిసేలా చేశారన్నారు.
మోదీ వారణాసిలో కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ పై 1,50,000 ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. అయోధ్యలో సమాజ్ వాదీ పార్టీకి చెందిన అవదేశ్ ప్రసాద్ భాజపా అభ్యర్థి లల్లూ సింగ్పై విజయం సాధించారు. భాజపా కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్లో ఆరు



స్థానాలతో సహా మొత్తం 99 స్థానాలను ఇండియా గెలుచుకుంది. లోక్సభ ఎన్నికల్లో భాజపా 240 సీట్లలో విజయం సాధించినా, ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి మరో 32 సీట్లు కావాల్సి రావడంతో చంద్రబాబునాయుడు(టీడీపీ), నీతీశ్కుమార్ (జేడీయూ) సహాయం తీసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది.

# తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

● పేపర్-1లో 67.13 శాతం, పేపర్-2లో అర్హత సాధించిన 34.18 శాతం మంది
● పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాలిఫై
● పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే క్వాలిఫై ● ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంతడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాలిఫై అయ్యారు. పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే అర్హత సాధించారు. అభ్యర్థులు ఫలితాల కోసం వెబ్సైట్ను సందర్శించాలని అధికారులు సూచించారు. గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలతో పోలిస్తే ఈ ఏడాది పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 30.24 శాతం, పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 18.88 శాతం పెరిగిందని వెల్లడించారు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. ఈసారి టెట్ అర్హత సాధించనివారు వచ్చే టెట్కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా టెట్లో అర్హత సాధించిన వాళ్లు డీఎస్సీకి ఎలాంటి ఫీజులేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. అందుకే తదుపరి టెట్, డీఎస్సీ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.




















# తెలంగాణను చుట్టేసిన రుతుపవనాలు

● పలు జిల్లాల్లో భారీ వర్షాలు
● రైతులకు గుడ్ న్యూస్ తెలిపిన వాతావరణ శాఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు, రైతులకు గుడ్న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నై రుతి రుతుపవనాలు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో బుధవారం అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. అదే విధంగా కొన్ని జిల్లాల్లో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. కింది స్థాయి గాలులు పశ్చిమ వాయువ్య దిశల నుంచి రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెప్పింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో పలు చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. కాగా, మంగళవారం హైదరాబాద్ తోపాటు పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. మరోవైపు, పిడుగుపాటుకు సిద్దిపేట జిల్లాలో ఓ రైతు, మెదక్ జిల్లాలో ఓ మహిళ మృతి చెందారు.

# విద్యపై ఇంత నిర్లక్ష్యమా..?

● రూ.7వేల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి ● పేద విద్యార్థులను వేధిస్తున్న కాలేజీ యాజమాన్యాలు
● వెంటనే ప్రభుత్వం నిధులను విడుదల చేయాలి ● డిప్యూటీ సీఎం మల్లు భట్టితో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విద్యా రంగం పై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం సరికాదని, రూ. 7వేల కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్/మెడిసిన్/పీజీ/డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని కృష్ణయ్య తో పాటు బీసీ నేతలు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి చర్చలు జరిపారు. ఈ ప్రతినిధి వర్గంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, అంజి, రాజేందర్, వేముల రామకృష్ణ, రఘుపతి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్సులు చదివే బిసి/ ఈబిమసి/ ఎస్సి/ఎస్టి విద్యార్థుల 7వేల కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ క్రింది పేర్కొన్న అంశాలను దృష్టిలో పెట్టుకోని వెంటనే ఫీజు బకాయిలు దాదావు 7వేల కోట్లు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఫీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు. గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలను చెల్లించక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. క్లాసుల నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తున్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీని మూలంగా బీఈ, బీటెక్, ఫార్మసీ, ఎం టెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మొత్తం ఫీజులు విద్యార్థులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారని అన్నారు. రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం విద్యార్థులకు కూడా ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన తర్వా త విద్యార్థులకు వాపస్ ఇస్తామని అంటున్నారు. ఫీజులు కట్టలేక పోతే క్లాసులకు రానివ్వటం లేదు. దీని మూలంగా విద్యార్థుల చదువు దెబ్బతింటుంది. పి.జి కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందినవారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. దీనితో ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువు కోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడ సర్టిఫికేట్లు వెళ్ళ లేకపోతున్నారని అన్నారు. హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థులను క్లాసులకు రానివ్వడం లేదు. ఫీజులు రాకపోవడంతో చదువుకోవడం ఇబ్బందిగా తయారైందన్నారు. దీనితో విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. పేద కులాలు చదువుకుంటే సంపన్న వర్గాల దోపిడీ పాలన అంతమవుతుందని గత ప్రభుత్వం భయపడి ఇవ్వలేదు. చదువు ద్వారా పేద కులాలలో చైతన్యం పెరిగి రాజ్యాధికారం దిశగా ఉద్యమాలు వస్తాయని భయపడుతున్నారు. రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు చెల్లించపోతే కాలేజీలలో లెక్చరర్స్ జీతాలు ఎలా చెల్లించాలి. కాలేజీలు ఏలా నడుపాలని కాలేజీ యాజమాన్యాలు భాద పెడుతున్నారని, అందు కోసం వెంటనే బకాయిలు విడుదల చేయాలని కృష్ణయ్య కోరారు.

# హైదరాబాద్‌కు ఓ బ్రాండ్ ఇమేజ్ ఉంది

● బిర్యానీ కల్తీ చేసి సిటీ పరువు తీయొద్దు
● రెస్టారెంట్ అసోసియేషన్లకు మంత్రి దామోదర రాజనర్సింహ స్వీట్ వార్నింగ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్కు ఓ బ్రాండ్ ఇమేజ్ ఉందని.. హైదరాబాద్ బిర్యానీకి ఓ చరిత్ర ఉందన్నారు తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ. ఆహారాన్ని కల్తీ చేసి సిటీ పరువు తీయొద్దని హోటల్ నిర్వాహకులకు వార్నింగ్ ఇచ్చారు మంత్రి. ఆహారాన్ని కల్తీ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. గత నెల నగరంలోని పలు ప్రముఖ రెస్టారెంట్లలో ఫుడ్ కమిషన్ అధికారులు సోదాను నిర్వహించారు. ఈ దాడుల్లో నివ్వెరపోయే దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. పాడైన పదార్థాలు, కల్తీ వస్తువులతో వండుతున్నట్లు తెలిసింది. దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు సీరియస్ అయ్యారు. హోటల్ నిర్వాహకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే హోటల్ అసోషియేషన్ ప్రతినిథులు గతంలో ఒక సామావేశం ఏర్పాటు చేసి హైజిన్ నిర్వహించడంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉంటే తాజాగా సిటీలోని ప్రముఖ హోటల్స్ అసోసియేషన్లతో తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి.. కొంతకాలంగా వెలుగులోకి వస్తున్న ఆహార కల్తీ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిజాం కాలం నుండి హైదరాబాద్ బిర్యానీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందన్నారు. కానీ ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో వెలుగు చూస్తున్న అంశాలు మాత్రం ఆందోళనకరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను పెంచుతున్నామని.. ఈ క్రమంలో హోటల్ యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి సూచించారు. నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని వివిధ అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేశారు. హైదరాబాద్ను మెడికల్ టూరిజం హబ్గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి 6 నెలలకు ఒకసారి వర్క్ షాప్ల నిర్వహణతో పాటు అవగాహన సదస్సులను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా హోటల్స్ యజమానులు చేసిన పలు విజ్ఞప్తులపై సానుకూల స్పందించారు. హైదరాబాద్లోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. నాసిరకం ఆహారం సరఫరా చేస్తూ వినియోగదారుల జేబులు ఖాళీ చేయడమే కాకుండా.. వారి ఆరోగ్యాన్ని కూడా నిర్వాహకులు నాశనం చేస్తున్నారు. కొన్ని రోజుల పాటు నిల్వ ఉంచిన మాంసం, ఇతర వస్తువులను వంటల్లో వినియోగిస్తూ కస్టమర్ల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న దృశ్యాలు అంతా విస్తుపోయేలా చేశాయి. దీంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం.. భవిష్యత్తులో ఆహారాన్ని కల్తీ చేస్తే సహించబోమని హోటల్ నిర్వాహకులను హెచ్చరించింది

# తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన పదేళ్ల తర్వాత తెలంగాణపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి కలిసి కుట్ర.లు మొదలుపెట్టారని ఆరోపించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి(సీఎస్) ఆదిత్యనాథ్ దాస్ను తెలంగాణ నీటిపారుదల, జల వనరుల శాఖ సలహాదారుగా నియమించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. నియామకం వెనక దాగి ఉన్న రహస్యం ఏంటో చెప్పాలని, వెంటనే పదవి నుంచి ఆయన్ను తొలగించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నారంటూ బాల్క సుమన్ మండిపడ్డారు. విభజన సమయంలో ఏపీలో కలిపిన ఏడు మండలాలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకూ ఒక్క మాటా మాట్లాడలేదన్నారు. భద్రాచలం రూరల్ మండలం యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పురుషోత్తపట్నం, పిచ్చుకలపాడు పంచాయతీలను రాష్ట్రంలో కలిపేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు ఎవరు విఘాతం కలిగించినా చూస్తూ ఊరుకోమంటూ తెలుగు రాష్ట్రాల సీఎంలను ఉద్దేశిస్తూ హెచ్చరించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు నాంపల్లి కోర్టులో చుక్కెదురు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు భుజంగరావు, తిరుపతన్నలకు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. వారి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. తమను రాజకీయ దురుద్దేశంతో అరెస్ట్ చేశారని, తమపై ఎలాంటి సాక్ష్యాలు లేవని పిటిషనర్లు భుజంగరావు, తిరుపతన్నల తరవు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.అయితే, ఛార్జిషీట్ దాఖలు చేశామని, మరింత విచారించాల్సి ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. కాబట్టి వారికి బెయిల్ ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ బెయిల్ పిటిషన్లపై మంగళవారం వాదనలు పూర్తయ్యాయి. నాంపల్లి కోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. ఈరోజు న్యాయమూర్తి వారి పిటిషన్లను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# మేడారంలో సీఎం రేవంత్ డ్రీం ప్రాజెక్టు

వనదేవతల స్మృతివనాన్ని ఏర్పాటు చేసే దిశగా సర్కార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః యావత్ తెలంగాణ ప్రజలు భావోద్వేగంతో ఇట్టే కనెక్టు అయ్యే అంశాల్లో ఒకటి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర. వనదేవతలైన సమ్మక్క సారలమ్మ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలపాలనే భావనతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన డ్రీం ప్రాజెక్టుల్లో ఒకటైన ప్రాజెక్టును తెర మీదకు తీసుకొచ్చారు. మేడారంలో వనదేవతల స్మృతివనాన్ని ఏర్పాటు చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం సూత్ర ప్రాయంగా నిర్ణయించింది. ఇందుకోసం గద్దెల వెనుకున్న 25 ఎకరాల స్థలంలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ వనంలో తల్లుల జాతర విశేషాలతో పాటు అప్పటి వస్తువులు.. శాసనాలు.. వనదేవతల ప్రాశస్త్య వివరాలతో మ్యూజియంను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాదు చిలకల గుట్టను సుందరీకరించటంతోపాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కసరత్తు చేస్తునారు. దీనికి సంబంధించిన డీపీఆర్ ను అధికారులు కసరత్తు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ములుగు జిల్లాలోని మేడారంలో రెడేళ్లకు ఒకసారి జాతరను నిర్వహించటం తెలిసిందే. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ జాతర కోసం కోట్లాది మంది తరలి రావటం తెలిసిందే. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే జాతర నాలుగు రోజుల పాటు జరగటం సంప్రదాయం. ఇందుకోసం పది రాష్ట్రాల నుంచి కోటికిపైగా భక్తులు హాజరవుతారు. దేశంలో కుంభమేళా తర్వాత అంతటి స్థాయి కార్యక్రమం దీన్నేనని చెప్పాలి. ఈ స్మృతి వనంతో రేవంత్ సర్కారు నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందని చెబుతున్నారు. ఇన్ని ప్రభుత్వాలు చేయని పనిని రేవంత్ చేయటం ద్వారా పాలనలో తన మార్కు చూపించాలని భావిస్తున్నారు.

# కేసీఆర్‌కు ‘కరెంట్’ షాక్

● ఒప్పందాలపై కమిషన్ తాజా నోటీసు ● పదేళ్లు అప్రతిహతంగా సాగిన కేసీఆర్ సర్కార్
● తాము సాధించిన విజయాల్లో విద్యుత్ అంశాన్ని తరచూ ప్రస్తావించిన గులాబీ దళపతి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో పదేళ్లు అప్రతిహతంగా సాగిన కేసీఆర్ ప్రభుత్వంలో తాము సాధించిన విజయాల్లో విద్యుత్ అంశాన్ని తరచూ ప్రస్తావిస్తుంటారు గులాబీ బాస్. ఆ మాటకు వస్తే ప్రతిపక్ష నేతగా కూడా ఆయన రేవంత్ సర్కారు విద్యుత్ అంశంలో ఫెయిల్ అయినట్లుగా ఘాటు విమర్శలు చేయటం తెలిసిందే. ఆయన తన ఇమేజ్ ను పెంచుకోవటానికి విద్యుత్ అంశాన్నితరచూ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు అదే విద్యుత్ అంశం కేసీఆర్ కు దిమ్మ తిరిగే షాకిచ్చేలా మారింది. యాదాద్రి.. భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణంతో పాటు.. ఛత్తీస్ గఢ్ లో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై ఈ నెల 15 లోవు సమాధానాలు ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేయటం ఆసక్తికరంగా మారింది. ఈ శనివారం తాము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు పంపాలంటూ కమిషన్ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న జస్టిస్ ఎల్ ణరసింహారెడ్డి పేర్కొన్నారు. కమిషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తమ నోటీసులకు సమాచారం ఇచ్చేందుకు ఈ నెలాఖరు వరకు టైం అడిగారని.. కానీ తాము ఈ నెల 15 వరకు టైం ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ విచారణలో వెలుగు చూసిన అంశాల్ని ఆయన వెల్లడించారు. ప్రాథమికంగా యాదాద్రి.. భద్రాద్రి థర్మల్ విద్యుత్కేంద్రాల నిర్మాణం టెండరు పద్దతిలో కాకుండా నామినేషన్ విధానంలో చేపట్టినట్లుగా వెల్లడించారు. దీంతో పాటు విద్యుత్ కొనుగోలు ఒప్పందాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడినట్లుగా గుర్తించారు. ఆయా అంశాల్లో సమగ్ర విచారణ కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మరో పాతిక మంది కీలక అధికారులకు.. ప్రజాప్రతినిధులకు లేఖలు రాసినట్లుగా పేర్కొన్నారు. ఆయా అంశాల్లో సమగ్ర సమాచారం కోసం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వగా.. జూన్ చివరి వరకు టైం కోరినట్లుగా పేర్కొన్నారు. అయితే.. తాము ఈ వారాంతం వరకు మాత్రమే గడువు ఇస్తున్నట్లుగా చెప్పారు. తాము అడిగిన సమాచారం కోసం నోటీసులు అందుకున్న వారి విషయంలోకి వెళితే..అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారంతా ఉండటం గమనార్హం. – మాజా సీఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు – నాటి ముఖ్య కార్యదర్శులు సురేష్ చందా – అర్వింద‌కుమార్ – ఎస్ కే జోషి – అజయ్ మిశ్రా తదితరులు ఉన్నారు.అయితే వారు మాత్రం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము అమలు చేశామే తప్పించి ఇంకేమీ చేయలేదని వారు చెబుతున్నారు. కేసీఆర్ పాలనలో విద్యుత్ పైనిర్ణయాలు ఎలా ఉండేవన్న దానికి నిదర్శనంగా కొన్ని ఉదాహరణల్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉందన్న కారణంగా రెండు వేల మెగావాట్లను దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల వద్ద కొనుగోలు చేసేందుకు వీలుగా ఒక జీవో జారీ చేశారని.. ఆ తర్వాత ఎక్కడి నుంచైనా కరెంట్ కొనుగోలు చేయొచ్చంటూ పాత జీవోలను మార్చి మరో జీవోను ఇచ్చినట్లుగా ఎస్ కే జోషి కమిషన్ కు వివరించినట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియ లేకుండానే ఒప్పందాలు చేసుకోవటాన్ని ప్రశ్నిస్తున్నారు. కమిషన్ పలువురిని ప్రశ్నించే క్రమంలో ఒక ఆసక్తికర అంశం వెల్లడైంది. ఛత్తీస్ గఢ్ తో కేసీఆర్ సర్కారు ఒప్పందం చేసుకునే నాటికి ఛత్తీస్ గడ్ విద్యుత్కేంద్రం నిర్మాణ దశలోఉందన్న విషయాన్ని గుర్తించారు. నిర్మాణంలో ఉన్న విద్యుత్ కేంద్రం నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకోవటం విస్మయానికి గురి చేస్తోంది. చివరి మూడేళ్లతర్వాత 2017లో కరెంటు సరఫరా మొదలుపెట్టిన సదరు రాష్ట్రం నాలుగేళ్ల పాటు కొనసాగించి.. ఆ తర్వాత ఆపేసినట్లుగా గుర్తించారు. ఈ మొత్తం ఎపిసోడ్ లో ఎంత నష్టం వాటిల్లిందన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.చూస్తుంటే తనకు ఇమేజ్ తెచ్చి పెట్టిన విద్యుత్ అంశంలోనే ఆయనకు పూడ్చుకోలేనంత డ్యామేజ్ జరగనుందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది.

# విద్య ద్వారానే ప్రగతి సాధ్యం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడు వారి జీవితం మారుతుంది. ప్రజా ప్రతినిధిగా మేము, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపినప్పుడే వారికి మంచి జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేటి నుంచి పాఠశాలల ప్రారంభం నేపథ్యంలో సిద్దిపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా సిద్దిపేట జిల్లా పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచింది. అభివృద్ధిలో విద్యలో ఏ రంగంలో అయినా సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో అగ్రగామిగా నిలుస్తూ వస్తుందన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన వసతులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిది ద్దుకున్నామని చెప్పారు. అలాగే పాఠశాలలో హాస్టల్కి వెంటనే డైనింగ్ రూమ్ మంజూరు చేయిస్తానని హామీ ఇస్తున్నాను. కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా మన ఊరు –మనబడి కార్యక్రమాన్ని కొనసాగించి ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అన్ని ప్రభుత్వం స్కూళ్లలో ఇచ్చిన మాట ప్రకారం పారిశుధ్య సిబ్బందిని, ఉచిత కరెంటు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. వెంటనే 25 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నింపాలన్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి నిత్యం ఉంటుందని హామీనిచ్చారు.

# రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ధ్వజం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విద్యుత్ కొనుగోళ్లు , కాళేశ్వరం ప్రాజెక్టుల విచారణపై మాజీమంత్రి జగదీశ్ రెడ్డి స్పందించారు. విచారణ కమిషన్లు వాటి పని అవి చేసుకుంటాయని, రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు ఎందుకు లీకులు ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరంలో నీళ్లు నిలిపి సాగు నీరు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పత్తి విత్తనాల కొరతలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని, కృత్రిమ కొరత సృష్టించి వాటిని బ్లాక్లో విక్రయిస్తున్నారని మండిపడ్డారు. బ్లాక్ దందాలో ఓ మంత్రి పాత్ర ఉందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఆధారాలు అందగానే త్వరలో పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడిస్తానన్నారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టులపై విచారణ పేరుతో రైతు రుణమాఫీ అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలు గడిచినా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలు దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. తమ చేతగానితనం కప్పివుచ్చుకునేందుకు కమిషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ ముగియడంతో హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తారనే దురుద్దేశంతోనే ఇలాంటి పనులకు దిగుతున్నారన్నారు. కాంగ్రెస్ చేసే ఆరోపణల్లో నిజం లేదనే విషయం తెసుస్తోందని.. తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు ఉన్న దుస్థితి మళ్లీ కనిపిస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతను బీఆర్ఎస్ పార్టీ ప్రజల దృష్టికి తీసుకెళ్తుందన్నారు. కమిషన్ల విచారణ పేరుతో రైతు రుణమాఫీ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

# ఏపీ సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు

టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలను చేపట్టిన నారా చంద్ర బాబు నాయుడికి తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయుడికి అపారమైన అనుభవం ఉందని, ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగంలో హైదరాబాద్ను దేశంలోనే నెం.1గా నిలపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలంగాణలో కూడా తెలుగు దేశం పార్టీని బలోపేతం చేసే దిశగా చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతారని, తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి చంద్రబాబు సేవలు అవసరం అని తెలిపారు.

# విజిలెన్స్, కాగ్ రిపోర్టులు అందాయి

కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః విజిలెన్స్, కాగ్ రిపోర్టులు అందినట్లు కాళేశ్వరం విచారణ కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఏజెన్సీలతో సమావేశమయ్యారు. అఫిడవిట్ దాఖలు చేయాల్సిందిగా వారిని ఆదేశించారు. గ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకోవాలనే అఫిడవిట్ ఫైల్ చేయమన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.

చంద్రఘోష్ మాట్లాడుతూ.. టైం బౌండ్ గురించి ఏజెన్సీలందరూ చెప్తున్నారు. ప్రభుత్వం విధించిన సమయంలోపే ప్రాజెక్టు అందించినట్లు వారు చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణం, డిజైన్, నిర్వహణ గురించి పూర్తి సమాచారం ఇవ్వాలని ఎజెన్సీలను ఆదేశించా. కమిషన్కు ఎవరు ఏది చెప్పినా ప్రతిదీ రికార్డు రూపంలో ఉండాలి. ఈ నెలాఖరు లోవు అఫిడవిట్ రూపంలో సమాధానం ఇవ్వాలని వారిని ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఎవరి ఆదేశాల మేరకు పనులు జరిగాయనేది రికార్డు రూపంలో సమాధానం వచ్చాక వాళ్లను సైతం విచారణకు పిలుస్తామని జస్టిస్ చంద్రఘోష్ తెలిపారు. సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు చేయమన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు వచ్చిన వాళ్ల అఫిడవిట్ వచ్చాక.. ఇతరులను కూడా పిలుస్తామన్నారు. కొంతమంది అధికారులు రాష్ట్రంలో లేరని, వాళ్లనూ విచారణ చేస్తామన్నారు. తప్పుడు అఫిడవిట్ ఫైల్ చేసినట్లు తమ దృష్టికి వస్తే తెలిసిపోతుందని.. వారిపై తగిన చర్యలు ఉంటాయని జస్టిస్ చంద్రఘోష్ హెచ్చరించారు.

# అమిత్ షాను హోం శాఖ నుంచి తప్పించాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిరంజన్ తెలిపారు. నిజమైన ప్రజా సేవకుడికి అహంకారం ఉండదంటూ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసినవేనని అంతా భావిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంతో సమాజంలో విద్వేషాలు పెరిగాయంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను ఈ సందర్బంగా గుర్తు చేశారు. మోహన్ భగవత్ వ్యాఖ్యలపై బుధవారం గాంధీభవన్లో నిరంజన్ స్పందించారు. మణిపూర్ అల్లర్లపై భగవత్ చేసిన వ్యాఖ్యలు మోడీ వైఫల్యాలను బయట పెడుతున్నాయన్నారు. భవిష్యత్తులో బీజేపీలో జరగబోయే పరిణామాలకు భగవత్ చేసిన వ్యాఖ్యలు సాక్ష్యంగా నిలుస్తాయని చెప్పారు. అలాగే ఈ వ్యాఖ్యలు బీజేపీలో అంతర్గత విభేదాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లుగా ఉన్నాయన్నారు. ఆయన వ్యాఖ్యలను గమనిస్తే.. నరేంద్ర మోదీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికయ్యే అవకాశం కూడా లేకుండా పోయేదని నిరంజన్ అభిప్రాయ పడ్డారు. పాత వారికే పాత శాఖలు కేటాయించి.. మోదీ తన అశక్తతను ప్రకటించుకున్నారని విమర్శించారు. అయితే కేంద్ర హోం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తప్పించాలని ప్రధాని మోదీని నిరంజన్ డిమాండ్ చేశారు. ఇంట్లో పాము ఉన్నట్లే అమిత్ షా దేశంలో హోం మంత్రిగా ఉన్నారన్నారు. మరోవైపు మోదీ ప్రభుత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, బిహార్ సీఎం నితీష్ కుమార్లు.. ఎక్కువ కాలం ఉండలేరని నిరంజన్ తెలిపారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
గురువారం
13 జూన్ 2024




# ఏపిలో కొలువు దీరిన
# కొత్త మంత్రి వర్గం



ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ (మంగళగిరి), ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు (టెక్కలి), కొల్లు రవీంద్ర (మచిలీపట్నం) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. నాదెండ్ల మనోహర్ (తెనాలి), సత్యకుమార్ (ధర్మవరం), వంగలపూడి అనిత (పాయకరావుపేట), పొంగూరు నారాయణ( నెల్లూరు సిటీ), నిమ్మల రామానాయుడు (పాలకొల్లు), ఎన్ఎండీ ఫరూక్ (నంద్యాల), ఆనం రామనారాయణరెడ్డి (ఆత్మకూరు), పయ్యావుల కేశవ్ (ఉరవకొండ) మంత్రులుగా ప్రమాణం చేశారు. అనగాని సత్యప్రసాద్ (రేపల్లె), కొలుసు పార్థసారథి (నూజివీడు), డోలా బాల వీరాంజయనేయ స్వామి (కొండపి), గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి), కందుల దుర్గేశ్ (నిడదవోలు), గుమ్మడి సంధ్యారాణి (సాలూరు), బీసీ జనార్దన్రెడ్డి (బనగాలపల్లి), టీజీ భరత్ (కర్నూలు సిటీ), సవిత (పెనుకొండ), వాసంశెట్టి సుభాష్ (రామచంద్రపురం), కొండపల్లి శ్రీనివాస్ (గజపతినగరం), మందిపల్లి రామ్ ప్రసాద్రెడ్డి (రాయచోటి)తో మంత్రులుగా గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు.



నారా లోకేశ్


వంగలపూడి అనిత


పి. నారాయణ


నాదెండ్ల మనోహర్


కొల్లు రవీంద్ర


ఎన్ఎండీ ఫరూఖ్


అచ్చెన్నాయుడు


సత్యకుమార్ యాదవ్


నిమ్మల రామానాయుడు


రాంప్రసాద్ రెడ్డి


ఆనం రామనారాయణ రెడ్డి


పయ్యావుల కేశవ్


అనగాని సత్యప్రసాద్


కొలుసు పార్థసారథి


బాల వీరాంజనేయస్వామి


గొట్టిపాటి రవికుమార్


కందుల దుర్గేశ్


గుమ్మడి సంధ్యారాణి


బీసీ జనార్దన్ రెడ్డి


టీజీ భరత్


ఎస్. సవిత


వాసంశెట్టి సుభాష్


కొండపల్లి శ్రీనివాస్





## టీ20 వరల్డ్ కప్‌లో రిజ్వాన్ చెత్త రికార్డు.. మిల్లర్ ఫుల్ ఖుషీ!

టీ20 వరల్డ్ కప్-2024లో పాకిస్థాన్ ఎట్టకేలకు పాయింట్ల ఖాతా తెరిచింది. తొలి రెండు మ్యాచ్లో అమెరికా, భారత్ చేతిలో ఓడిన పాక్ మంగళవారం గెలువు రుచి చూసింది. న్యూయార్క్ వేదికగా కెనడాతో జరిగిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలర్ల పోరాటాన్ని ఈ సారి వృథా చేయకుండా బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడారు.

మొదట కెనడా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 106 పరుగులు చేసింది. ఓపెనర్ ఆరోన్ జోన్స్ (52; 44 బంతుల్లో, 4 ఫోర్లు) టాప్ స్కోరర్. మహ్మద్ అమీర్ (2/13), హారిస్ రవూఫ్ (2/26) చెరో రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం పాకిస్థాన్ 17.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మహ్మద్ రిజ్వాన్ (53 నాటౌట్; 53 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) అజేయ అర్ధశతకంతో సత్తాచాటాడు. బాబర్ అజామ్ (33; 33 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) ఫర్వాలేదనిపించాడు.

కాగా, హాఫ్సెంచరీ సాధించిన మహ్మద్ రిజ్వాన్ అరుదైన రికార్డుతో పాటు చెత్త రికార్డు నమోదు చేశాడు. టీ20ల్లో 50+ స్కోరు అత్యధిక చేసిన ఓపెనర్గా రోహిత్ శర్మ సరసన రిజ్వాన్ నిలిచాడు. రోహిత్ 118 ఇన్నింగ్స్లో 30 అర్ధశతకాలు సాధించగా రిజ్వాన్ 71 ఇన్నింగ్స్లో ఈ ఘనత అందుకున్నాడు. ఈ జాబితాలో వీరిద్దరి తర్వాతి స్థానాల్లో బాబర్ అజామ్ (28 హాఫ్ సెంచరీలు; 84 ఇన్నింగ్స్), డేవిడ్ వార్నర్ (27 హాఫ్ సెంచరీలు; 98 ఇన్నింగ్స్) ఉన్నారు. ఇద్దరూ అయిదు హాఫ్సెంచరీలు సాధించాడు. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో బంతుల పరంగా అత్యంత నిదానంగా అర్ధశతకం చేసిన ఆటగాడిగా రిజ్వాన్ రికార్డులకెక్కాడు. కెనడాతో జరిగిన మ్యాచ్లో 52 బంతుల్లో 50 మార్కు అందుకున్నాడు.అంతకుముందు ఈ చెత్త రికార్డు డేవిడ్ మిల్లర్ పేరిట ఉంది. ఇటీవల నెదర్లాండ్స్తో జరిగిన మ్యాచ్లో మిల్లర్ 50 బంతుల్లో హాఫ్సెంచరీ సాధించాడు. కొన్నిరోజుల వ్యవధిలోనే కోరుకోని రికార్డు మిల్లర్ పోగొట్టుకున్నాడని, రిజ్వాన్కు మిల్లర్ థ్యాంక్స్ చెప్పాలని నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు. కాగా, టీ20 ప్రపంచకప్లో 100 కంటే తక్కువ స్ట్రైక్రేటుతో హాఫ్ సెంచరీ చేసిన ఏకైక ఆటగాడు రిజ్వాన్.

# మళ్లీ అదే తప్పిదం..

## గవాస్కర్, కపిల్ దేవ్ తిట్టినా మారని రోహిత్ శర్మ!

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్ విషయంలో దిగ్గజ క్రికెటర్లు కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్ చేసిన సూచనలను కెప్టెన్ రోహిత్ శర్మ పట్టించుకోలేదు. టీమ్ బెస్ట్ పేసర్ అయిన జస్ప్రీత్ బుమ్రాతో తొలి ఓవర్ వేయించకపోవడాన్ని ఈ దిగ్గజ ఆటగాళ్లు తప్పుబట్టారు. కెప్టెన్గా రోహిత్ శర్మ చేస్తున్న ఘోర తప్పిదమని విమర్శించారు.

పాకిస్థాన్తో విజయానంతరం రోహిత్ శర్మ తప్పిదాన్ని ప్రస్తావిస్తూ గవాస్కర్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను లోయరార్డర్లో బ్యాటింగ్ చేయమంటే చేస్తారా? అని ప్రశ్నించాడు. అత్యుత్తమ బౌలర్ అయిన జస్ప్రీత్ బుమ్రాను తొలి ఓవర్లోనే బరిలోకి దించాలని అభిప్రాయపడ్డాడు.

ఘోర తప్పిదం..

'భారత క్రికెట్లో బౌలర్లు అత్యంత అరుదుగా గుర్తింపు పొందుతారు. చాలా రోజుల తర్వాత భారత బౌలర్లు మ్యాచ్ విన్నింగ్ క్రెడిట్ అందుకున్నారు. అయితే ఈ మ్యాచ్లో జస్ప్రీత్ బుమ్రా తొలి ఓవర్ వేస్తాడని భావించా. కానీ అతనికి మూడో ఓవర్ ఇచ్చారు.

అత్యుత్తమ బౌలర్కు బంతిని ఇవ్వకుండా 12 బంతులను వృథా చేయడం ఎందుకు? టీమిండియా బెస్ట్ బ్యాటర్స్ అయిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను లోయరార్డర్లో బ్యాటింగ్ చేయమని చెప్పగలరా? వారు అత్యుత్తమ బ్యాటర్లు కాబట్టే ఓపెనర్లుగా ఆడుతున్నారు. అత్యుత్తమ పేసర్లు కూడా తొలి ఓవరే బౌలింగ్ చేయాలి.'అని గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

ఇది టీ20 ఫార్మాట్..

కపిల్ దేవ్ సైతం రోహిత్ శర్మ కెప్టెన్సీని మందలించాడు. 'వికెట్లు తీసే సామర్థ్యం కలిగిన బౌలర్ బుమ్రా. అతన్ని ఐదు లేదా ఆరో ఓవర్లో బౌలింగ్కు దించితే మ్యాచ్ను చేజార్చుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.

ఇది టెస్టు మ్యాచ్ కాదు. టీ20 ఫార్మాట్. ఆదిలోనే వికెట్లు సాధిస్తే ప్రత్యర్థిపై ఒత్తిడి పెరుగుతుంది.

కాబట్టి బుమ్రాతో రెండు ఓవర్లు స్పెల్ వేయించి వికెట్లు సాధిస్తే ప్రత్యర్థి జట్టు కష్టాల్లో పడుతుంది. అంతేగాక మన ఇతర బౌలర్లకు ఉపశమనంగా అనిపిస్తుంది. కొన్నిసార్లు బుమ్రా బౌలింగ్లో పరుగులు రావొచ్చు. కానీ సానుకూల ధోరణితో ముందుకు సాగాలి" అని కపిల్ దేవ్ సూచించాడు.



పట్టించుకోని రోహిత్..

కపిల్ దేవ్, గవాస్కర్ సలహాలను రోహిత్ ఏ మాత్రం పట్టించుకోలేదు. అమెరికాతో మ్యాచ్లో నాలుగో ఓవర్లో బుమ్రాను బరిలోకి దించాడు. తొలి ఓవర్ను అర్ష్ దీప్ సింగ్తో వేయించాడు. తన ఫస్ట్ ఓవర్లోనే అర్షీప్ సింగ్ రెండు వికెట్లు తీసాడు.

## భారత్‌కు తీవ్ర అన్యాయం..

## ఖతార్ తొండాటకు మ్యాచ్ రిఫరీ సపోర్ట్



ఫుట్బాల్ చరిత్రలోనే అత్యంత దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. ఖతార్ తొండాట ఆడి భారత్పై నెగ్గింది. సరైన గోల్ కాదని భారత ఆటగాళ్లు మ్యాచ్ రిఫరీని అభ్యర్థించినా లాభం లేకపోయింది. రివ్యూకు వెళ్లమని ఎంత నచ్చజెప్పినా మ్యాచ్ రిఫరీ మొండి వైఖరి భారత్ కొంపముంచింది. అంతిమంగా ఫుట్బాల్ ప్రపంచకప్-2026 ఆసియా జోన్ క్వాలిఫయిర్స్ మూడో రౌండ్కు ఇండియా అర్హత సాధించలేకపోయింది.

గ్రూప్-ఏలో భాగంగా ఖతార్ జట్టుతో మంగళవారం భారత్ మ్యాచ్ ఆడింది. మూడో రౌండ్కు అర్హత సాధించాలంటే ఈ పోరులో భారత్ తప్పక నెగ్గాలి. కానీ మ్యాచ్ రిఫరీ చెత్త నిర్ణయంతో ఈ కీలక పోరుతో 1-2తో ఇండియా ఓటమిపాలైంది. ఆసక్తికరంగా సాగిన ఈ మ్యాచ్లో 72 నిమిషాల పాటు భారత్దే పూర్తి ఆధిపత్యం. 37వ నిమిషంలో లాలియాన్జువాల గోల్ కొట్టి భారత్ ఖాతాను తెరిచాడు. ఆ తర్వాత అదే జోరును ఇండియా ప్రదర్శించిది.

కానీ 73వ నిమిషంలో మ్యాచ్ మారిపోయింది. ఖతార్ ప్లేయర్ యూసఫ్ కొట్టి హెడర్ను భారత గోల్కీపర్ గుర్ప్రీత్ సింగ్ నిలువరించాడు. ఆ తర్వాత బంతి గోల్లైన్ దాటి బయటకు వెళ్లింది. కానీ ప్రత్యర్థి ఆటగాడు హ్మీ అల్ హుస్సేన్ లైన్ దాటిని బంతిని వెనక్కి లాగి సహచర ప్లేయర్ యూసఫ్కు పాస్ చేశాడు. యూసఫ్ దాన్ని నెట్లోకి పంపించాడు. దీన్ని గోల్గా మ్యాచ్ రిఫరీ ప్రకటించాడు. బాల్ లైన్ దాటినట్లు స్పష్టంగా కనిపించినా మ్యాచ్ రిఫరీ ఖతార్కు సపోర్ట్ చేయడం గమనార్హం. రివ్యూకు వెళ్లమని భారత్ ఆటగాళ్లు చేసిన అభ్యర్థనను రిఫరీ పట్టించుకోలేదు. ఆ షాక్లో ఉన్న భారత్ను ఖతార్ దెబ్బతీసింది. 85వ నిమిషంలో గోల్ చేసి 2-1 ఆధిక్యానికి చేరింది. మ్యాచ్ ముగిసేవరకు ఆధిక్యాన్ని కాపాడుకుని విజయం సాధించింది. కాగా, ఖతార్తో పాటు కువైట్ ఆసియా జోన్ క్వాలిఫయర్స్లో మూడో రౌండ్కు అర్హత సాధించింది.

## రూ. 240 కోట్లతో నిర్మాణం.. కూల్చి వేయనున్న న్యూయార్క్ స్టేడియం!



టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా భారత్ వర్సెస్ అమెరికా మధ్య జరిగే మ్యాచ్కు న్యూయార్క్లోని నాసౌ కౌంటీ క్రికెట్ మైదానం ఆతిథ్యం ఇవ్వనుంది. మరికాసేపట్లో ఈ మ్యాచ్ ప్రారంభం కానుండగా.. ఈ మైదానంలో ఇదే చివరిదిగా తెలుస్తోంది. ఈ మ్యాచ్ అనంతరం ఈ స్టేడియాన్ని కూల్చివేయనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.అమెరికాలో క్రికెట్కు ఆదరణ పెంచాలనే లక్ష్యంతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) టీ20 ప్రపంచకప్ 2024 ఆతిథ్య దేశంగా ఎంపిక చేసింది. లీగ్ మ్యాచ్లను న్యూయార్క్తో పాటు ఫ్లోరిడా, డల్లాస్లో నిర్వహించింది. ఈ టోర్నీ కోసం ఐసీసీ ఏకంగా రూ. 240 కోట్లతో న్యూయార్క్లో నాసౌ కౌంటీ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించింది. మూడు నెలల్లోనే 34 వేల సీటింగ్ కెపాసిటీతో ఈ స్టేడియాన్ని అందుబాటులోకి తెచ్చింది. అయితే ఈ స్టేడియంలో డ్రాప్ ఇన్ పిచ్లను రెడీ చేయడంతో అన్నీ మ్యాచ్లు లో స్కోరింగ్ గేమ్స్గా మారాయి. ముఖ్యంగా బ్యాటర్లు అనూహ్య బౌన్స్, టర్న్, పేస్తో ఇబ్బంది పడ్డారు. దాంతో ఈ మైదానంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దాంతో అభిమానులు కోరుకున్న అసలు సిసలు మజా లభించలేదు. ఏడు మ్యాచ్లో ఏ జట్టు కూడా 140 పరుగులు చేయలేదు. టీ20 ప్రపంచకప్ 2024 కోసం తాత్కలికంగా ఈ స్టేడియాన్ని నిర్మించారు. ఈ టోర్నీ అనంతరం కూల్చేయనున్నారు. ఈ వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 7 మ్యాచ్ల కోసం రూ. 240 కోట్లు ఖర్చు పెట్టారా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే అమెరికాలో క్రికెట్కు ఆదరణ పెంచి.. ఒలింపిక్స్లో భాగం చేయాలని ఐసీసీ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుకు వెనుకాడటం లేదు.

## ఐపీఎల్ క్రికెటర్ భారీ మోసం..

## రూ 6 కోట్లతో టీమ్ ఓనర్‌కు కుచ్చు టోపీ!



ఐపీఎల్ మాజీ క్రికెటర్, ఉత్తరాఖండ్ ప్లేయర్ రాబిన్ బిష్త్పై పోలీస్ కేసు నమోదైంది. రాబిన్ బిష్త్తో పాటు మరో ముగ్గురు తనను మోసం చేశారని, మాయ మాటలతో రూ. 6.10 కోట్లు కాజేశారని తమిళనాడు ప్రీమియర్ లీగ్(టీఎన్పీఎల్)లోని సేలమ్ స్పార్టాన్స్ జట్టు ఓనర్ ఎమ్ సెల్వకుమార్ పోలీసులను ఆశ్రయించాడు.

సేలమ్ టీమ్ ఓనర్ ఫిర్యాదుతో చెన్నైలోని సీసీబీ-1 పోలీసులు మాజీ క్రికెటర్ రాబిన్ బిష్త్తో పాటు అతని స్నేహితులు ఆకాశ్ సుమ్రా(మరో క్రికెటర్), సతీష్ కుమార్, నితిన్ ఖోఖర్పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

ఎఫ్ఐర్, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాబిన్ బిస్ట్, ఆకాశ్ సుమ్రాలు సెల్వకుమార్కు సతీష్ కుమార్, నితిన్ ఖోఖర్ అనే ఇద్దరి వ్యక్తులను పరిచయం చేశాడు. ఈ ఇద్దరికి వెస్టిండీస్ వేదికగా జరిగే కరేబియన్ ప్రీమియర్ లీగ్లో(సీపీఎల్)ని ఓ జట్టులో భాగస్వామ్యం ఉందని నమ్మించారు. ఆ జట్టులోని 25 శాతం వాటాను అమ్మాలనుకుంటున్నామని, రూ. 22 కోట్లు ఇస్తే ఆ వాటాను ఇచ్చేస్తామని సెల్వకుమార్తో ఒప్పందం కుదుర్చుకున్నారు.

అందుకు తగ్గట్లుగానే నకిలీ పేపర్లను సృష్టించారు. ఇది నిజమేనని నమ్మిన సెల్వకుమార్ వారికి పలు దఫాల్లో రూ. 6 కోట్ల 10 లక్షల వరకు చెల్లించాడు. ఈ డీల్లో దుబాయ్కి చెందిన ఓ క్రికెట్ ఏజెంట్ మధ్యవర్తిగా కూడా వ్యవహరించాడని సెల్వకుమార్ ఆరోపించాడు. చివరకు తాను మోసపోయానని గ్రహించి డబ్బులు తిరిగి చెల్లించమంటే బెదిరింపులకు దిగుతున్నారని, గత్యంతరం లేకనే తాను పోలీసులను ఆశ్రయించానని సెల్వకుమార్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

మరోవైపు ఎఫ్ఐఆర్లో తన పేరును చేర్చడంపై రాబిన్ బిస్ట్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ మోసానికి తనకు ఎలాంటి సంబంధం లేదని, నిందితులను సెల్వకుమార్కు పరిచయం చేసిన మాట వాస్తవమని, కానీ ఈ డీల్ గురించి తనకు ఏం తెలియదన్నాడు. పోలీసుల విచారణకు సహకరిస్తానని చెప్పాడు.

ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టుకు చేరగా..పలువురు అరెస్ట్ అయినట్లు తెలుస్తోంది. ఈ ఉదంతం నేపథ్యంలో టీఎన్పీఎల్పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆటగాడి ప్రమేయంపై అనేక వార్తలు ప్రచారం అవుతున్నాయి. ఐపీఎల్లో రాబిన్ బిస్ట్.. ఢిల్లీ డేర్డెవిల్స్కు ఆడాడు.

దేశవాళీ క్రికెట్లో 100కి పైగా ఫస్ట్ క్లాస్ మ్యాచ్లు ఆడటంతో పాటు భారత్-ఏ జట్టుకు కూడా ప్రాతినిథ్యం వహించాడు. రాబిన్ బిష్త్పై పోలీస్ కేసు పెట్టిన సెలం స్పార్టాన్స్ టీమ్ ఓనరే.. టీఎన్పీఎల్ 2024 వేలంలో అతన్ని తిరిగి కొనుగోలు చేయడం గమనార్హం.

## యో-యో ఓ పనికిమాలిన టెస్ట్: గౌతమ్ గంభీర్

ఆటగాళ్ల ఫిట్నెస్కు ప్రమాణికంగా నిర్వహించే యో-యో టెస్ట్పై టీమిండియా మాజీ ఓపెనర్, కోల్కతా నైట్రైడర్స్ మెంటార్ గౌతమ్ గంభీర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. యో-యో అనేది ఓ పనికిమాలిన టెస్ట్ అని, ఇది క్రికెటర్లకు ఏ మాత్రం అవసరమే లేదని అభిప్రాయపడ్డాడు. ఆటగాళ్ల ప్రతిభ, నైపుణ్యం ఆధారంగా జట్టును ఎంపిక చేయాలని, ఫిట్నెస్ టెస్ట్తో కాదన్నాడు.

భారత జట్టులో ఆటగాళ్ల ఫిట్నెస్ సామర్థ్యాలను పరీక్షించేందుకు యో-యో టెస్ట్ నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. ఈ టెస్ట్లో పాసైన ఆటగాళ్లనే సెలెక్టర్లు భారత జట్టుకు ఎంపిక చేస్తారు. టీమిండియాలోకి ఫిట్నెస్ సంప్రదాయాన్ని తీసుకొచ్చిన విరాట్ కోహ్లీ సారథ్యంలో ఈ యో యో టెస్ట్ను ప్రవేశ పెట్టారు.

గత 10 ఏళ్లుగా ఆటగాళ్ల ఫిట్నెస్ను యో-యో టెస్ట్ ద్వారానే నిర్ణయిస్తున్నారు. విరాట్ కోహ్లీతో పాటు శుభ్మన్ గిల్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజాలు యో-యో టెస్ట్లో బెస్ట్ పెర్ఫామర్స్గా గుర్తింపు పొందారు. భారత్తో పాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా వంటి చాలా దేశాలు ఈ పద్దతిని ఉపయోగిస్తున్నాయి. తాజాగా ఈ యో-యో టెస్ట్పై ఓ జాతీయ ఛానెల్తో మాట్లాడిన గంభీర్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆటగాళ్ల ఫిట్నెస్ను కోచ్ గుర్తించాలి కానీ, యో యో టెస్టు కాదని అభిప్రాయపడ్డాడు.

'ఫిట్నెస్ ఒక అంశంగా మాత్రమే ఉండాలి. ఫిట్గా ఉన్నామని తెలుసుకునేందుకు ఫిట్నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరం లేదు. ఈ ఫిట్నెస్ టెస్ట్లను నేను ఏ మాత్రం అంగీకరించను. కొంతమంది ఆటగాళ్లు శారీరకంగా దృఢంగా ఉంటారు. మరి కొందరు జిమ్లో బాగా బరువులు ఎత్తగలరు. కొందరు మంచి సామర్థ్యం కలిగి ఉంటారు. కానీ బరువులు ఎత్తలేరు. ఆటగాళ్లు ఫిట్గా ఉన్నారా? లేదా? అని నిర్ణయించాల్సింది ట్రైనర్. యో-యో టెస్ట్ కాదు.

ఏదీ కూడా బెంచ్మార్క్గా ఉండకూడదు. దానికి నేను ఏ మాత్రం ఒప్పుకోను. నా విషయానికొస్తే.. నేను యో-యో టెస్ట్లో అర్హత సాధించగలను. కానీ జిమ్లో బరువులు ఎత్తలేను. అంత మాత్రానా నాకు ఫిట్నెస్ లేనట్లు కాదు. ఆటగాళ్ల బలహీనతలను అధిగమించేలా చేయడమే ట్రైనర్ బాధ్యత. కానీ, యో-యో ప్రాతిపదికన ఆటగాళ్లను ఎంపిక చేయడం సరైన మార్గం కాదు. ఆటగాళ్ల ప్రతిభ, బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యాల ఆధారంగా ఎంపిక చేయాలి.'అని గంభీర్ అభిప్రాయపడ్డాడు.

ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్ 2024తో టీమిండియా హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగియనుంది. అతని వారసుడిగా గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్గా బాధ్యతలు చేపడుతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో యోయో టెస్ట్పై గంభీర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.




## చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా

టీ20 వరల్డ్ కప్-2024లో ఆస్ట్రేలియా రికార్డు విజయాన్ని నమోదు చేసింది. ఆంటిగ్వా వేదికగా బుధవారం నమీబియాతో జరిగిన మ్యాచ్లో ఆల్రౌండర్ షోతో అదరగొట్టి తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. ఆడమ్ జంపా (4/12) ధాటికి మొదట నమీబియా 17 ఓవర్లలో 72 పరుగులకు ఆలౌటైంది. గెర్హార్డ్ ఎరాస్మస్ (36; 43 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్.

నమీబియా జట్టులో ఇద్దరు మినహా మిగిలనెవరూ రెండంకెల స్కోరును అందుకోలేకపోయారు. ఆసీస్ బౌలర్లలో జంపాతో పాటు హేజిల్వుడ్, స్టొయినిస్ చెరో రెండు, కమిన్స్, నాథన్ ఎలిస్ తలో వికెట్తో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో ఆస్ట్రేలియా 5.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించింది. ట్రావిస్ హెడ్ (34 నాటౌట్; 17 బంతుల్లో, 5 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ వార్నర్ (20; 8 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), మిచెల్ మార్ష్ (18 నాటౌట్, 9 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్) ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా పలు రికార్డులు బద్దలుకొట్టింది. టీ20 వరల్డ్ కప్లో బంతుల పరంగా అత్యంత భారీ విజయాన్ని సాధించిన రెండో జట్టుగా ఆసీస్ రికార్డు సృష్టించింది. 86 బంతులు మిగిలుండగానే ఆసీస్ లక్ష్యాన్ని సాధించింది. కాగా, ఈ రికార్డు జాబితాలో శ్రీలంక అగ్రస్థానంలో ఉంది. 2014 టీ20 ప్రపంచకప్లో నెదర్లాండ్స్పై లంక 90 బంతులు మిగిలుండగానే విజయతీరాలకు చేరింది.ఇక మిగిలిన స్థానాల్లో ఆస్ట్రేలియా (82 బంతులు, బంగ్లాదేశ్పై-2021), భారత్ (81 బంతులు, స్కాట్లాండ్పై-2021), శ్రీలంక (77 బంతులు, నెదర్లాండ్స్పై 2021) ఉన్నాయి.ఆస్ట్రేలియా మరో ఘనత సాధించిది. టీ20 వరల్డ్ కప్లో పవర్ప్లేలో ప్రత్యర్థిపై అత్యధిక ఆధిక్యాన్ని సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా చరిత్రకెక్కింది. ఇవాళ మ్యాచ్లో నమీబియా మొదటి ఆరు ఓవర్లలో 17/3 స్కోరుతో నిలిచింది. మరోవైపు ఆసీస్ 74/1 మెరుపు స్కోరు సాధించింది. ప్రత్యర్థి స్కోరు కంటే 57 పరుగులు ఎక్కువగా చేసింది. అంతకుముందు ఈ రికార్డు నమీబియా పేరిట ఉండేది. స్కాట్లాండ్తో జరిగిన మ్యాచ్లో నమీబియా పవర్ప్లేలో ప్రత్యర్థి కంటే 55 స్కోరు అధికంగా సాధించింది. 2021 వరల్డ్కప్లో జరిగిన ఈ పోరులో స్కాట్లాండ్ 27/2, నమీబియా 82/2 స్కోరు చేశాయి.




సూర్య cinema@suryaa.com
హైదరాబాద్ గురువారం 13 జూన్ 2024



సూర్య సినిమా

# 'విశ్వం' నుంచి గోపీచంద్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్

మాచో స్టార్ గోపీచంద్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తన లేటెస్ట్ మూవీ 'విశ్వం' మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. షేడ్స్, క్యాప్ తో, ట్రెండీ అవుట్ ఫిట్స్ ధరించి, స్పోర్ట్స్ బైక్‌ను నడుపు తున్న గోపీచంద్ పోస్టర్‌లో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. దర్శకుడు శ్రీను వైట్ల తన హీరోలను స్టైలిష్ బెస్ట్ అవతా ర్‌లలో ప్రజెంట్ చేయడంలో స్పెషలిస్ట్, విశ్వం కోసం మేకోవర్ అయిన గోపీచంద్ పోస్టర్‌లో లైట్ గడ్డంతో అల్ట్రా-మోడిష్‌గా కనిపించారు. మేకర్స్ ఫస్ట్ స్ట్రైక్ వీడి యోతో ఈద్ సందర్భంగా మాస్ ఫీస్ట్‌ని అందించారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది. హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పి స్తున్నారు. కెవి గుహన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనువైట్ల పలు బ్లాక్‌బస్టర్స్‌తో అనుబంధం ఉన్న గోపీ మోహన్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఎడిటర్‌గా అమర్‌రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ మన్నె. ఈ సినిమాలో హీరోయిన్, ఇతర వివరాలు త్వరలో తెలియజేయ నున్నారు మేకర్స్. విశ్వం సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగు తోంది.



## 'హరోం హర' ప్రోమోస్ ఎక్సయిటింగ్ గా వున్నాయి హీరో అడివి శేష్

హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. యంగ్ హీరోలు అడివి శేష్, విశ్వక్ సేన్ ముఖ్య అతిధులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. సూపర్ స్టార్ మహేష్ బాబు తో సుధీర్ బాబు ఆడియో ఇంట్రాక్షన్ ని రిలీజ్ చేశారు. ఆడియో ఇంట్రాక్షన్‌లో సూపర్ స్టార్ మహేష్ బాబు మాట్లాడుతూ.. అందరికీ నమ స్కారం. హరోం హర టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా ట్రైలర్ చూశాను. చాలా ఎక్సయిటింగ్



గా అనిపించింది. సుధీర్ బాబు చాలా కొత్తగా కనిపించారు. బ్యాగ్ డ్రాప్, ప్రిమైజ్ కొత్తగా వుంది. ఈ రోజుల్లో ఆడియన్స్ ఇలాంటి బ్యాక్ డ్రాప్ ని ఇష్టపడుతున్నారు. హరోం హర టైటిల్ ట్రాక్ చాలా నచ్చింది. టీం అంతా చాలా హార్డ్ వర్క్ చేసింది. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు. హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ.. ఈ ఈవెంట్ కి చీఫ్ గెస్ట్ లు గా వచ్చిన విశ్వక్, అడివి శేష్ కి థాంక్స్. మా నాన్న గారు ఫస్ట్ టైం నా సినిమాకి సంబధించిన ఈవెంట్ కి రావడం ఆనందంగా వుంది. ఆయన రైట్ సినిమాకే వచ్చారని నాకు తెలుస్తుంది. మహేష్ బాబు బిజినెస్ మ్యాన్ సినిమాలో 'నీ టార్గెట్ టెన్ మైల్స్ అయితే ఏమ్ ఫర్ ది లెవంత్ మైల్' అని వుంటుంది. నేను ట్వెల్త్ మైల్ కి గురి పెట్టాను. కొట్టాను. ఒక సాలిడ్ సినిమా తీసి, ఎంతో మందికి చూపించి, వారు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ తో ఇంత నమ్మకంగా మాట్లాడుతున్నాను. ఈ సీన్ ఎలా తీస్తే పగిలిపోతుంది, ఈ ఫ్రేం ఎలా చూస్తే అదిరిపోతుందనే అప్రోచ్ తో ఈ సినిమా చేశాం. ట్రైలర్ లో చూస్తున్న ప్రతి డిటేయిల్ టీం అందరి ఎఫర్ట్ వుంది. ఇప్పటివరకూ తెలుగు ఇండస్ట్రీలో ఇలాంటి బ్యాక్ డ్రాప్ తో ఎలాంటి సినిమా రాలేదు. సినిమా చూసినప్పుడు ఆడియన్స్ ఇదే ఫీల్ అవుతారు. జూన్ 14న ప్లీజ్ వాచ్ ఇట్ ఇన్ థియేటర్స్. సూపర్ స్టార్ట్ కృష్ణ గారు నా మావయ్య. నా హీరో. హరోం హర ఆయన కోరుకున్న సినిమా. ఆయన నన్ను ఎలాంటి క్యారెక్టర్ లో చూడాలని అనుకున్నారో అలాంటి సినిమా అని చాలా కాన్ఫిడెంట్ గా చెబుతున్నాను. ఆయన ఆశీస్సులు వుంటాయి.

## మహారాజ స్టొరీ, స్క్రీన్ ప్లే చాలా స్పెషల్



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్ స్టోన్ మూవీ 'మహారాజ'రిలీజ్ కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్ ఫుల్ రోల్‌లో నటిం చారు. విజయ్ సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్‌ని హ్యూజ్ బడ్జెట్ లావిష్‌గా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. ప్రముఖ డిస్ట్రి బ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలోమ్యాసీవ్‌గా రిలీజ్ చేయ నుంది. ఈ సినిమా జూన్ 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో హీరో విజయ్ సేతుపతి విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు. ఇది చాలా అద్భుత మైన జర్నీ. 50 సినిమాలు చేశాను. ఈ జర్నీలో దాదాపు 500 వందలకు పైగా కథలు విన్నాను. ఎంతో మందిని కలిశాను. హిట్స్, ఫ్లాప్స్ చూశాను. రిజల్ట్ ఏదైనా అది గొప్ప అనుభవాన్ని ఇచ్చింది. ఇది చాలా వందర్ ఫుల్ జర్నీ. ఇప్పటివరకూ చాలా రకాల సినిమాలు, క్యారెక్టర్స్ చేశాను. మహారాజలో చేసిన క్యారెక్టర్ నా గత సినిమాలకి డిఫరెంట్‌గా వుంటుంది. నా క్యారెక్టర్ ఇంట్రో వర్ట్‌గా వుంటుంది, అదే సమయంలో యాంగ్రీమ్యాన్‌లా వుంటుంది. అదే టైం లో ఫ్యామిలీని ప్రొటెక్ట్ చేసే క్యారెక్టర్. ఈ క్యారెక్టర్ చాలా బ్యాలెన్సింగ్‌గా వుంటుంది. నితిలన్ చాలా చక్కగా సినిమాని ఎగ్జిక్యూట్ చేశారు. తనకి స్క్రీన్ ప్లే పై చాలా మంచి గ్రిప్ వుంది. స్క్రీన్ ప్లే ఈ సినిమాలో చాలా స్పెషల్‌గా వుంటుంది. అందరూ క్యారెక్టర్స్ చాలా బాగా చేశారు. తను ఈ సినిమాని తీర్చి దిద్దిన విధానం చాలా బావుంది. డైరెక్టర్‌తో క్యారెక్టర్ గురించి లోతుగా చర్చించడం ఫస్ట్ హోమ్ వర్క్. ఇది చాలా ముఖ్యం. రోల్‌ని అర్థం చేసుకోవడం మోస్ట్ ఇంపార్టెంట్. దిని కోసం డైరెక్టర్ తో ఎక్కువ టైం స్పెండ్ చేస్తుంటాను. అది మూవీ చూసినప్పుడే తెలుస్తుంది. ఇప్పుడే దాని గురించి చెప్పకూడదు. ఈ స్క్రీన్ ప్లే చాలా డిఫరెంట్. దాని గురించి ఎక్కువ చెబితే ఎక్స్ పీరియన్స్ స్పాయిల్ చేసినట్లు వుంటుంది. సుధన్ సర్‌తో ఇది నా థర్డ్ ఫిల్మ్. ఆయన చాలా పాషన్ వున్న నిర్మాత. మంచి కథలు చేయడానికి ఇష్టపడతారు. చాలా సెన్సిబుల్ ప్రొడ్యూసర్. ఆయనతో మరో సినిమా చేయబో తున్నాను. కాంతారకు మ్యూజిక్ చేసిన అజనీష్ ఈ సినిమా అద్భుతమైన మ్యూజిక్ చేశారు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా బావుటుంది. సాంగ్స్ కూడా చాలా బావుంటాయి.

## 'ప్రణయ గోదారి' టైటిల్ పోస్టర్

ప్రముఖ కమీడియన్ అలీ ఇంటి నుంచి సదన్ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారు. సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్న చిత్రం 'ప్రణయ గోదారి'. ఈ చిత్రానికి పి.ఎల్.విఘ్నేష్ దర్శకుడు. తాజాగా ఈ మూవీ టైటిల్ ఫస్ట్ లుక్‌ను ప్రముఖ సంఘ సేవకులు అంబర్ పేట్ శంకరన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబర్ పేట్ శంకర్ మాట్లాడుతూ..లి 'చిన్న చిత్రాలకు సినీ పరిశ్రమలోని అందరూ అండగా నిలువాలి. చిన్న సినిమా అయినప్పటికీ మంచి కంటెంట్ తో వస్తున్న ప్రణయ గోదావరి సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. నిర్మాతగా పారమళ్ల లింగయ్యకు ఈ సినిమా ద్వారా మంచి సక్సెస్‌తో పాటు, డబ్బులు కూడా రావాలని ఆకాంక్షిస్తున్నాను' అని అన్నారు.. నిర్మాత పారమళ్ళ లింగయ్య మాట్లాడుతూ..లి 'నాకెంతో ఇష్టమైన అంబర్ పేట్ శంకరన్న 'ప్రణయ గోదారి' పోస్టర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తాం. అందరూ ఆదరించి మా చిత్రాన్ని పెద్ద హిట్ చేయాల'ని కోరారు. ఈ చిత్రంలో హీరోగా ప్రముఖ హాస్య నటుడు అలీ సోదరుడి కుమారుడు సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్ గా, ఇతర కీలక పాత్రలలో సాయికుమార్, 30 పృథ్వి, జబర్దస్త్ రాజమౌళి, సునిల్ రావినూతల తదితరులు నటిస్తున్నారని తెలిపారు.




## 14న మాక్‌టైల్ 2

కన్నడ బ్లాక్ బస్టర్ నిర్మాత రచయిత దర్శకుడు హీరో డార్లింగ్ కృష్ణ నటించిన లవ్ మోక్టైల్ 2 మూవీ ఈనెల 14న విడుదల కాబోతోంది. ఈ సినిమాకు సంగీత దర్శకుడు నకుల్ అభయాన్కర్ మంచి మ్యూజిక్ అందించాడు. డార్లింగ్ కృష్ణ గతంలో జాకీ, మధ రంగి, రుద్రతాండవ, చార్లీ లవ్ మాక్టైల్ వంటి సినిమాలతో బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడు. ఈ సినిమాలో మిలిన నాగరాజ్, అమృత అయ్యం గర్, రచల్ డేవిడ్, నకుల్ అభయాన్కర్ ముఖ్య పాత్రలు పోషించారు. డార్లింగ్ కృష్ణ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరించడమే కాక తనే హీరోగా నటించి మెప్పించాడు. కన్నడలో ఈ లవ్ మోక్టైల్, లవ్ మోక్టైల్ 2 బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలుగా నిలవగా.. ఇప్పుడు ఈ సినిమాని తెలుగులో కంచి కామాక్షి కోల్కతా కాళీ క్రియేషన్స్ పతాకంపై ఎం వి ఆర్ కృష్ణ నిర్మాతగా వ్యవ హరిస్తూ మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఎం.వి.ఆర్ కృష్ణగారు మాట్లాడుతూ : కన్న డలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమాని తెలుగులో అనువదించి ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నాం. డార్లింగ్ కృష్ణ కన్నడలో బ్లాక్ బస్టర్ హీరోగా మంచి సిని మాల్లో నటిం చాడని. అతను దర్శకత్వం చేస్తూ నటించిన ఈ సినిమా కన్నడ బ్లాక్ బస్టర్‌గా నిలవగా ఈ నెల 14న తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాం. డిస్ట్రిబ్యూటర్లు ఈ సినిమాను చూసి బాగుందని రిలీజ్ చేయడానికి ఇష్టపడి కొనుక్కున్నారు. తెలుగు ప్రేక్ష కులు కూడా ఈ సినిమా చూసి ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.




## కుటుంబ సమేతంగా చూసేలా 'మ్యూజిక్ షాప్ మూర్తి'

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. ఫ్లై హై సినిమాస్ బ్యానర్ పై హర్ష గారపాటి, రంగారావు గారపాటి ఈ మూవీని నిర్మించారు. శివ పాలడుగు ఈ సినిమాకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. 'మ్యూజిక్ షాప్ మూర్తి' జూన్ 14న విడుదల కానుంది. ఈ క్రమంలో దర్శకుడు శివ పాలడుగు మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే.. మాది విజయవాడ. అమెరికాలో ఉద్యోగం చేశాను. అక్కడే నాకు ఫ్రెండ్‌గా హర్ష పరిచయ మయ్యాడు. అమెరికాలోనే డైరెక్షన్ కోర్సులో డిప్లోమా చేశాను.



నాకు మొదటి సినిమా అవకాశం చాలా సులభంగానే వచ్చింది. నా ఫ్రెండ్స్ నిర్మాతలు కావడంతో అంతా చాలా ఈజీగా జరిగిపోయింది. పాతికేళ్ల కుర్రాడి కథ చెబితే మళ్లీ రొటీన్ అవుతుందని, కాస్త కొత్తగా ఉండాలనే ఈ మ్యూజిక్ షాప్ మూర్తి కథను రాసుకున్నాను. ఈ కథకు అజయ్ ఘోష్ అయితే బాగుంటుందని అనుకున్నాను. కాస్త కొత్తగా ఉంటుందనే ఆయనతో ఈ కారెక్టర్ వేయించాను. ఆయన అద్భుతంగా ఎమోషన్స్ పండిస్తారని నాకు తెలుసు. ఈ సినిమా అనుకుంటున్న టైంలో ఇంకా పుష్ప రాలేదు. కానీ ఆయన ఈ పాత్రను పోషించగల రని అనుకున్నాను. చాందినీ చౌదరి పాత్రతోనే సినిమా ప్రారంభం అవుతుంది. ఆమె పాత్ర చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. మూర్తి జీవితంలో అంజన వల్ల వచ్చిన మార్పులు సినిమాని ముందుకు తీసుకెళ్తాయి. అంజన కారెక్టర్‌లో చాందినీ చౌదరి అద్భుతంగా నటించారు. ఆమెకు ఇందులో తగిన ప్రాధా న్యం లభించింది. మ్యూజిక్ మీద చాలానే రీసెర్చ్ చేశాం. అప్పటి తరం సంగీతం, నేటి ట్రెండీ మ్యూజిక్ ఇలా అన్నింటిపై పరిశోధించాం. పవన్ మంచి సంగీతాన్ని ఇచ్చారు. ప్రతీ పాట సందర్భా నుసారంగానే వస్తుంది. ఎక్కడా ఇరికించినట్టుగా అనిపించదు. ఈ సినిమా ప్రయాణంలో నాకు బడ్జెట్ పరంగా ఎలాంటి సమస్యలు రాలేదు. నా స్నేహితులే నిర్మాతలు కావడంతో, వారు నా మీద నమ్మకంతో ఖర్చుకి వెనుకాడలేదు. అనుకున్నదానికంటే కాస్త ఎక్కువే ఖర్చు అయినా.. ఎక్కడా వృథాగా ఖర్చు పెట్టలేదు. నాకు మంచి టీం దొరికింది. ఆ టీం సహా యంతోనే సినిమాను ఇంత వరకు తీసుకు రాగలిగాను. అయితే సినిమా తీయడం కంటే.. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్, రిలీజ్ చేయడం, ప్రమోషన్స్ చేయడం చాలా కష్టంగా అనిపించింది. మొత్తానికి మా సినిమా జూన్ 14న రాబోతోంది. చాలా ఆనందంగా ఉంది.

## పద్మవ్యూహంలో చక్రధారి ట్రైలర్



వీసీ క్రియేషన్స్ బ్యానర్ పై కే. ఓ. రామరాజు నిర్మాతగా, సంజయ్‌రెడ్డి బంగారపు దర్శక త్వంలో రూపొందుతోన్న చిత్రం పద్మహ్యూహంలో చక్రధారి. ప్రవీణ్‌రాజ్‌కు మార్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ చేతుల మీదుగా రిలీజైన ఈ ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తుంది. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్‌గా సినిమా ఉండబోతుందని పేర్కొన్నారు. ట్రైలర్ చాలా బాగుందని ప్రేక్షకులకు సినిమాపై మంచి అంచనాలు ఏర్పడే విధంగా ఉందని తెలిపారు. సినిమా నిర్మించి విడుదల చేయడం అనేది ఓ సాహసమని ఆ విషయంలో చిత్ర నిర్మాత కే. ఓ. రామరాజు విజయం సాధించారు అని, సినిమా కూడా మంచి సక్సెస్ అవుతుందని అన్నారు. చిత్రంలో నటించిన హీరో ప్రవీణ్‌రాజ్‌కుమార్, హీరో యిన్స్ శశికా టిక్కో, అశురెడ్డిలకు ప్రత్యేక విషెస్ చెప్పారు. అలాగే చిత్రంలో నటించిన మిగితా నటీనటులకు, టెక్నిషియన్స్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. జూన్ 21న ప్రేక్షకుల ముందుకు వస్తున్న పద్మవ్యూహంలో చక్రధారి సినిమాను ప్రేక్షకులు ఆదరించి, విజయ వంతం చేయాలని కోరారు. ట్రైలర్ లో చూపించినట్లు ఫస్ట్‌లవ్‌లో ఫెయిల్ అయిన వ్యక్తి అదే ధ్యాసలో ఉంటూ వేదన పడుతాడని, దాని నుంచి ఎలా బయటపడ్డాడు అనే దాన్ని.. ఎంతో ఆసక్తితో అన్ని హంగులు సమపాలల్లో ఉండేలా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది.


## యూనిక్ ఎంటర్‌టైనర్ థ్రిల్లర్‌గా యేవమ్ అందర్నీ అలరిస్తుంది

చాందిని చౌదరి, వశిష్ట సింహా, భరత్‌రాజ్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి. దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రా నికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ప్రకాష్ దంతులూరి ముచ్చటించారు. ఆ విశేషాలివి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా నా కెరీర్ ప్రారంభమైంది. ఓ టైమ్‌లో హిందీలో లగాన్, తెలుగులో ఖుషి సినిమాలు నన్ను దర్శకుడిగా మారడానికి ప్రేరణ ఇచ్చాయి. అందుకే యూఎస్‌లో రిజైన్ చేసి ఇండియాకు వచ్చాను. ఆ సమయంలో నేను రాసుకున్న ఓ కథ ప్రియాంక దత్ గారికి వినిపించాను. అశ్వనీదత్ గారు కూడా కథ విని నాకు దర్శకత్వం అవకాశం ఇచ్చారు. నా తొలిసినిమా వైజయంతీ మూవీస్‌లో ఓంశాంతి సినిమా చేశాను. ఈ సినిమా తరువాత నా బిజినెస్‌ల్లో బిజీగా అవ్వడం వల్ల చాలా గ్యాప్ తీసు కున్నాను. కోవిడ్ గ్యాప్‌లో మళ్లీ సినిమా చేయాలని అనిపించింది. అనుకోకుండా నవదీప్‌ను కలవడం ఆసమ యంలోనే సీస్పెస్ పెట్టడం, ఆ టైమ్‌లో కలుసుకున్నాను. నవదీప్‌కు కాన్సెప్ట్ నచ్చి ఈ సినిమాకు నిర్మాతగా మారాడు. యేవమ్ అనేది సంస్కృత పదం, ఇతిహాసాలు, పురాణాలు చెప్పినప్పుడు ఇది ఇలా జరిగింది అని చెప్పడాన్నియేవమ్ అంటారు. ఈ సినిమాలోని పాత్రలు రియల్‌లైఫ్ పాత్రల్లా వుంటాయి. నలుగురు విభిన్నమైన వ్యక్తుల కథ ఇది. వంశీ అన్వేషణ లాంటి థ్రిల్లర్‌ను మనకు తెలిసిన పాత్రలతో చెబితే ఎలా వుంటుంది అనేది యేవమ్. ఈ టైటిల్ అర్థం ఎవరికి తెలియనిది అని తెలుసు. కానీ కథకు ఇదే యాప్ట్ టైటిల్. ఒక్కసారి సినిమా చూసిన తరువాత ఈ టైటిల్ గురించి అర్థం అవుతుంది. టైటిల్ గురించి ఇంత డిస్కషన్ జరగడం కూడా మాకు ప్లసే అవుతుంది. పోలీసాఫీసర్ కథ అయినా చాలా ఎంటర్‌టైనింగ్ థ్రిల్లర్ ఇది. పత్రి పాత్ర కూడా ఎంతో యూనిక్‌గా వుంటుంది. సినిమా మొత్తం సీరియస్ మూడ్‌లో వుండదు. ప్రతి సన్నివేశాన్నిఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. నేటి సమాజంలోని వ్యక్తులను చూసి రాసుకున్న పాత్రలే ఇవి. ప్రతి ఒక్కరికి జీవితంలో కొన్ని లక్ష్యాలుంటాయి. ఆ లక్ష్యాలను చేదించడానికి వాళ్లు పడే స్ట్రగుల్ ఈ కథ. అయితే చిత్రంలో ఓ అమ్మాయి తను అనుకున్న గోల్‌ను ఎలా చేరుకుంది? అనేది ఎంతో ఆస్తకికరంగా ఎంటర్‌టైనింగ్‌గా వుంటుంది. సమాజంలోని పాత్రలు, నా మైండ్‌లో రిజిస్టర్ అయిన పాత్రల్లోంచి వచ్చిందే యేవమ్.



## కల్కిలో దీపిక

వరల్డ్ వైడ్‌గా ఉన్న సినీ ప్రియులంతా ఎదురు చూస్తున్న మూవీ కల్కి 2898 ఏడీ. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ సినిమా.. మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. హాలీవుడ్ రేంజ్ లో కల్కి ప్రపంచాన్ని సృష్టించిన మేకర్స్.. అంతకుమించి ప్రమోషన్లు నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున సినిమాపై బజ్ క్రియేట్ చేస్తున్నారు. ఇటీవల ఈ మూవీ నుంచి ట్రైలర్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. మళ్ళీ ఇన్నాళ్లకు ఇలా.. ట్రైలర్ లో ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ వంటి భారీ క్యాస్టింగ్ అంతా కనిపించి మూవీపై అంచనాలను మరిన్ని పెంచేశారు. వరల్డ్ వైడ్ కు ట్రైలర్ కు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. నాగ్ అశ్విన్ వర్క్ తో పాటు కల్కి ప్రపంచాన్ని చూసి అంతా ఫిదా అవుతున్నారు. విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, వెహికల్స్, వెపన్స్ అన్నీ అదిరిపోయాయని చెబుతున్నారు. ఇప్పుడు కల్కి ట్రైలర్ నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. వీడియో చూశారా? ఇక ఈ సినిమా స్టోరీ కోసం జోరుగా చర్చ సాగుతోంది. కథ అంతా కొత్తగా ఉండనున్నట్లు అర్థమవుతోందని అంటున్నారు. అదే సమయంలో దీపికా పదుకొణె డబ్బింగ్ అసలు బాగోలేదని విమర్శలు చేస్తు న్నారు. దీపికానే చెప్పిందా లేక వేరే ఎవరైనా చెప్పారా అని ప్రశ్నిస్తున్నారు. తెలుగు తెలియని పాత్రలో ఆమె నటిం చిందా? లేక కావాలనే అలా చెప్పించారా? అని నెటిజన్లు అడుగుతున్నారు. ఈ విషయంపై రకరకాలుగా స్పంది స్తున్నారు. సైన్స్ డిస్టోపియన్ జోనర్ లో కల్కి సినిమా తెరకెక్కు తుంది కనుక.. లాంగ్వేజ్ ఎవల్యూషన్‌ను మేకర్స్ దృష్టిలో పెట్టుకున్నట్లు తెలుస్తోందని అంటున్నారు. కావాలనే అలా డబ్బింగ్ చెప్పించారని చెబుతున్నారు. 800 ఏళ్ల భవిష్యత్తు కోణంలో మూవీ వస్తుంది కాబట్టి.. భాషాపరమైన మార్పులకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044